నవతెలంగాణ
మహబూబ్‌నగర్
సోమవారం | డిసెంబర్ 25, 2023 | www.navatelangana.com

పెండింగ్ స్కాలర్‌షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయండి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

నియోజకవర్గ కేంద్రంలోని ఉన్నటువంటి విద్యారంగ సమస్యలను పరిష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు స్థానిక ఎమ్మెల్యే ఎన్ ఎం శ్రీనివాస్ రెడ్డి కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా స్కాలర్‌షిప్ రియంబర్స్మెంట్ 7,750 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయని తక్షణమే విడుదల చేయాలన్నారు. చాలా మంది విద్యార్థులు స్కాలర్‌షిప్ లపై ఆధారపడి చదువుతున్నారన్నారు. స్కాలర్‌షిప్ విడుదల కానందువలన విద్యార్థులు ఉన్నత చదువులు చదవడం లేదని వారు తెలిపారు. మహబూబ్ నగర్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ బిసి మహిళ కళాశాల హాస్టల్ అదనంగా ఏర్పాటు చేయాలని అన్నారు.జిల్లా కేంద్రంలో ఒకటే కళాశాల హాస్టల్ ఉన్నందున విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని గుర్తుచేశారు. జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ మహిళా కళాశాల లో ఉన్నటువంటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. 3500 మంది విద్యార్థులు చదువుతున్న కళాశాలలో ఏ మాత్రం కనీసమైన మౌలిక వసతులు, ట్రైలర్స్ లేవని ఆరోపించారు. తక్షణమే ఈ సమస్యలపై కృషి చేసి సమస్యలు పరిష్కరించాలని వారిని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భరత్ నాయకులు ఈశ్వర్, నందు,రాము, భాను, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పోరాట యోధుడు మల్లికార్జున్ :ఎమ్మెల్యే

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



తొలి తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన పోరాట యోధుడు సర్గీయ డాక్టర్ మల్లికార్జున్ అని అన్నారు. కి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీలో సర్గీయ డాక్టర్ మల్లికార్జున్ వర్ధంతి సందర్భంగా మల్లికార్జున్ గారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నేటి తెలంగాణ రాష్ట్ర సాకారానికి నాడు మర్రి చెన్నారెడ్డి, వెంకటస్వామి గారితో కలిసి వేసిన బీజం పడింది అని ఆయన గుర్తు చేశారు. నాడు కాంగ్రెస్ పార్టీ లో ఉన్న, తెం'వెనుక ఉండి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం తాను చేసిన కృషి అమోఘం అని ఆయన అన్నారు. నాడు విద్యార్థి విభాగంలో తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించారని ఆయన గుర్తు చేశారు. కుల మతాలకు అతీతంగా, ప్రాంతం వర్గం జాతి చూడకుండా అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన మహా నేత అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ వినోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీ లక్ష్మణ్ యాదవ్,భాగ్య లక్ష్మి మల్లికార్జున్, శ్రీ మను మల్లికార్జున్, బెక్కరి అనిత, జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు సాయిబాబా, జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ శ్రీ లింగంనాయక్ , అధ్యక్షుడు శ్రీ రాములు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సిరాజ్ ఖాద్రీ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లు నర్సింహరెడ్డి, శ్రీ ప్రదీప్ కుమార్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ కార్యనిర్వహక అధ్యక్షులు శ్రీ అజ్మత్ అలి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ సత్తూర్ చంద్రకుమార్ గౌడ్ , మాజీ కౌన్సిలర్ గంజి ఆంజనేయులు, సి జె బెనహర్, పట్టణ మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీ కిషన్ నాయక్, తాహెర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందరికీ అందించాలి



నవతెలంగాణ - హన్వాడ

ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందరికీ అందించాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు మండల కేంద్రంలో రైతు వేదిక దగ్గర జరిగిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై చెక్కుల పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నా నియోజకవర్గంలో ఉన్న ప్రజలంతా నా మనసులే అందరం కలిసి అన్వాడను అవినీతి రహితంగా అభివృద్ధి చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు ఎక్కువ అని అలాగే ప్రేమ కూడా ఎక్కువ అని అన్నారు ప్రజలకు సంక్షేమ పథకాలను అందించే విధంగా అధికారులు పనిచేయాలని సూచించారు హన్వాడ మండలానికి అధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసుకుందామని అన్నారు అన్ని రకాల శాఖ అధికారులు వారి శాఖలకు చెందిన సమస్యలు తమ దృష్టికి తీసుకొని రావాలని తగు విధమైన సూచనలు సలహాలు ఇవ్వాలని ఆయన అధికారులకు ఆదేశించారు విద్యా వైద్యానికి అధిక నిధులు తీసుకొచ్చి హన్వాడ మండలాన్ని మొదటి స్థానంలో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజ్, వైస్ ఎంపీపీ లక్ష్మి ,ఎంపీడీవో ధనుంజయ గౌడ్, తహసీల్దార్ కిష్టేనాయక్, డిప్యూటీ తహసీల్దార్ ఖలీద్, సాదక్ ,ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ బాల్ రెడ్డి, కొత్తకోట వెంకటరెడ్డి, సుధాకర్ రెడ్డి, లింగం నాయక్, వెంకటయ్యకృష్ణ యాదవ్ పలువురు పాల్గొన్నారు.

మీ సంక్షేమం కోసం కృషి చేస్తా : ఎమ్మెల్యే

నవతెలంగాణ- హన్వాడ

మీరు చేసే సేవా సమాజానికి ఎంతో గొప్పదని మీరు సమాజాన్ని ప్రభావితం చేసే ప్రధాన భూమిక పాత్రలో మీరు నేడు ఉన్నారని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హన్వాడ మండలం జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ సంక్షేమం కోసం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు ప్రజల పాలన ప్రారంభమైందని మేము పాలకులం కాదు సేవకులమన్నారు. ప్రజా సేవకుడిగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ప్రజలకు అవసరాలు తెలిసిన నాయకుడన్నారు. హన్వాడ మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామన్నారు. ప్రధానంగా విద్యా వైద్యం పరంగా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజల సమస్యలను అన్ని రకాలుగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని, వ్యవసాయ ఆదారిత గ్రామాల్లో నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు .ఆర్గనైజేషన్ లో భాగంగా ఏపూరి గ్రామాన్ని మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే ప్రతి గ్రామానికి ప్రతి తండాకి రవాణా సౌకర్యాలు మెరుగుపరచడానికి రోడ్డు నిర్మాణం చేయిస్తానన్నారు. విద్య కోసం ఈసారి బడ్జెట్లో అధిక శాతం నిధులు తీసుకొచ్చి మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హమినిచ్చారు. అలాగే అవసరమైన విధంగా కమ్యూనిటీ హాల్లో నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో జర్నలిస్టులు భగవంతు రెడ్డి ,రవీందర్ ,వెంకటయ్య ,ఏ కేశవులు, కాశీనాథ్ ,రఘుపతి రెడ్డి, నాయకులకు కృష్ణయ్య నరసింహులు, మోహన్, సత్తయ్య,కంకర కృష్ణయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



పరిగి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా దోమ వెంకటయ్య

నవతెలంగాణ- గండీడ్

పరిగి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా గండీడ్ మండలం లింగాయ పల్లి గ్రామానికి చెందిన దోమ వెంకటయ్య ఎన్నికయ్యారు.శనివారం హైదరా బాద్ ప్రజా భవన్ లో వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు.సందర్భంగా వెంకటయ్య



మాట్లాడుతూ..పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నాయకత్వంలో పరిగి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీగా ఎన్నుకున్నందుకు, అది .స్థానం మేరకు పార్టీ కొరకు పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి,మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే ఎమ్ నారాయణ,హనుమంతుతదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలతో చెలగాటం..

- జ్వరం పట్టిస్తున్న జూరాల ఆగ్రో ప్యాక్టరీ
- కెమికల్ ప్యాక్టరీతో సాగు భూములు కాలుష్యం
- సాగు పేరుతో భూములను కొనుగోలు చేసిన పారిశ్రామిక వేత్తలు
- తక్కువ ధరకు సాగు భూములు కొని ప్యాక్టరీ నిర్మాణం
- వాయు నీటి కాలుష్యంతో రోగాల బారిన పడే అవకాశం







నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఆధునిక వ్యవసాయం కోసం భూములు కొనుగోలు చేస్తున్నాం. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు వచ్చేవిధంగా పంటలు సాగు చేస్తాం. దీంతో ఈ ప్రాంత ప్రజలకు ఆధునిక వ్యవసాయం పట్ల అవగహన పెరగడంతో పాటు రైతు కూలీలకు ఉపాది లబిస్తోందని కంపెనీ యజమానులు నమ్మించి సాగు భూములన్నీ తక్కువ ధరకు కొనుగోలు చేశారు.ఎకరం రూ. లక్షన్నర నుంచి ఐదు లక్షలకు మించి కొనగోలు చేయలేదు. దీంతో చిన్న, సన్న కారు రైతుల నుంచి సాగు భూములను బలవంతంగా గుంజుకున్నారని రైతులు తెలిపారు. ఇప్పుడు సాగు భూములు పోయి వ్యవసాయ పనులు సైతం లభించడం లేదని కూలీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నారాయణపేట జిల్లా మరికల్ మండల పరిధిలోని చిత్తనూరు గ్రామ సమీపాన జూరాల ఆర్గానిక్ పార్మ్ ఆగ్రో ఇండస్ట్రీ పేరుతో ఇక్కడ భారీ పెట్టుబడితో ఇథనాల్ కంపెనీని ఏర్పాటు చేశారు. 540 ఎకరాలను సేకరించి ముందు సాగు కోసమని బుకాయించారు. ఇప్పుడు ప్రమాదకరమైన కెమికల్ కంపెనీని ఏర్పాటు చేస్తున్నారు. చిత్తనూరు,జిన్నారం, ఎకలాస్‌పూర్, పర్‌దీపూర్ తండా వాసులు 230 మంది రైతుల నుండి 540 ఎకరాలను సేకరించారు. వీరంతా చిన్న, సన్న కారు రైతులే. భూములు కొనుగోలు చేసేముందు వ్యవసాయం కోసమేనని నమ్మించారు. అంతేకాకుండా ఇక్కడ ఆధునిక సాగు చేయడం ద్వారా వ్యవసాయంపై అవగాహనతో పాటు అధిక దిగుబడులు వస్తాయని ఇక్కడి కూలీలకు ఉపాధి లభిస్తోందని వారు చెప్పారు. తీరా ఇక్కడ ప్రమాదకరమైన కంపెనీని మొదలు పెడుతున్నారని తెలిసి ఈ ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇక్కడ పెట్రోల్ ,డిజిల్ తయారీ కోసం ఉపయోగించే లిక్విడ్‌ను ఇథనాల్ కంపెనీలో తయారు చేస్తారు. ఈ కంపెనీ వల్ల అనేక రోగాలు వస్తాయి.అందుకే ఇక్కడ ఇథనాల్ కంపెనీని ఇక్కడ ఏర్పాటు చేయరాదని ప్రజాసంఘాల నాయకులు కోరారు.పెట్రోల్ తయారీ కోసం ఇతర ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలి.కాని 80 శాతం రైతుల నుంచి భూమిని సేకరించి వీరిని రోడ్డున పడేశారని పలు సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పట్టా భూములతో పాటు అసైన్డ్, ప్రభుత్వ భూములను సైతం కబ్జా చేసుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా సాగు, తాగునీటి కోసం అనేక ఆందోళన ద్వారా సాదించుకున్న కోయిల్‌సాగర్ నీటిని సైతం ఈ కంపెనీకి వాడుకోవడం పట్ల ఈ ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సాగు భూమి నీరు లేని ఈప్రాంత ప్రజలకు ఇక వలసలు తప్ప గత్యంతరం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



అనార్థాలు అనేకం...

ఇథనాల్ కంపెనీ వల్ల ప్రతి రోజు 450 టన్నుల బోగ్గు ఫులుసు గాలిలో నీటిలో కలుస్తోంది. అంతేగాకుండ కంపెనీ నుంచి వెలువడుతున్న కాలుష్యం వల్ల తాగునీటిలో మన్నెవాగులో కలుపుతున్నారు. నీరు కాలుష్యం వల్ల చేపలు సైతం చని పోతున్నాయి. మూగ జీవాలు తాగిన పశువులు ప్రణాలు వదులుతున్నాయి.కల్తీలేని వ్యవసాయ ఆహార పదార్థాలేవీ దొరకడం లేదు. ముఖ్యంగా పిల్లలు, వృద్దులు, రోగాల బారిన పడుతున్నారు. ఆస్తమా, చర్మ వ్యాధి, కంటి చూపు, కిడ్నీ కాళేయం, ఊపిరి తిత్తులకు ప్రమాదం ఏర్పడే అవకాశాలున్నాయని తెలుస్తోంది. ఇప్పటికైనా ఇటువంటి కంపెనీ విషయంలో నూతన ప్రభుత్వం వెంటనే నిర్మాణ పనులు ఆపాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

పెట్రోల్ ,,డిజిల్ ఉత్పత్తికి ఉపయోగపడే లిక్విడ్ తయారు చేయడానికి మరికల్ మండలం చిత్తనూరు గ్రామ సమీపంలో 540 ఎకరాలలో ఇథనాల్ కంపెనీని ఏర్పాటు చేస్తున్నారు.తక్కువ ధరలకు కొని ప్రాణాంతక కంపెనీలతో మా ప్రాణాల మీదికి తీసుకొస్తున్నారు.లిక్విడ్ తయారు చేయడానికి వరి ధాన్యం రైతులనుంచి సేకరిస్తారు. దాన్యంను పెట్రోల్ తయారు చేయ డానికి ఉపయోగించే సమయంలో అనేక రసాయానిక పదార్థాలు కలుపుతారు. అందులో నుంచి తయారయ్యే లిక్కిడ్ వల్ల గాలిలో, భూమిలో విషపూరితమైన తాగునీటిలో రసాయానిక పదార్థాలు కలుస్తాయి. దీంతో వాతావరణ కాలుష్యం ఏర్పడి ఈ ప్రాంత ప్రజలకు ప్రాణాంతకంగా మారే అవకాశాలున్నాయని పార్టీల నాయకులు తెలిపారు. ఈ కంపెనీ వద్దని ప్రజలు ఆందోళనలను చేస్తున్న పోలీసుల అండతో ప్రభుత్వం కంపెనీని పెడుతున్నారు.

భూములు పోయాయి ఇప్పుడు బతకలేకుండా చేస్తున్నారు.

ఎకరం అర ఎకరంతో కాలం గడుపే వాళ్లం. గత నాలుగేళ్లుగా మాకు ఉన్న భూములు కంపెనీ పెద్దలు గుంజుకున్నారు. మాకు అమ్మాలని లేకున్నా... బలవంతంగా కొనుగోలు చేశారు. ఇప్పుడు మాకు బతుకు దెరువు లేకుండా చేశారు. కంపెనీ పేరుతో ఇక్కడ జీవించకుండా చేస్తున్నారు.

**మహేందర్,చిత్తనూరు వాసి,
మరికల్ మండలం నారాయణపేట జిల్లా**

కాలుష్యం వెదజల్లే పరిశ్రమలను అడ్డుకుంటాం

జిల్లాలో ఏర్పాటు చేయదలుచుకున్న కాలుష్య పరిశ్రమలను అడ్డుకుని తీరుతాం.ముఖ్యంగా పేదల భూములను అప్పనంగా తీసుకొని భారీ పారిశ్రామిక వేత్తలకు కట్టబెడుతున్నారు. తక్కువ ధరలకు కొనుగోలు చేసిన భూములకు పరిహారం తిరిగి చెల్లించాలి. జాతీయ రహదారిపై ఇప్పటికే కాలుష్యంతో కూడిన పరిశ్రమల వల్ల అనేక రోగాలు వస్తున్నాయి.పెట్రోల్, డిజిల్ తయారిలో వాడే లిక్విడ్ కంపెనీ అయిన ఇథనాల్ అనేక రోగాలకు కారణమౌతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం ఇటువంటి కంపెనీలకు అనుమతివ్వడం మానుకోక పోతే తగిన బుద్ది చెబుతాం.

వెంకట్‌రామిరెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, నారాయణపేట

పోరాడి సాధించిన పట్టా లబ్ధిదారులకు న్యాయం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు
- కార్మికులకు అడ్డా స్థలాలు కేటాయించండి
- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి
- ప్రజా సంక్షేమం కోసం కలిసి రావాలి : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని పేదలందరికీ ఇంటి స్థలాల కోసం 2004లో పోరాడి పట్టాలు సాధించామని, వారందరికీ న్యాయం చేయాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రాములు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సీనియర్ నాయకులు కే గోపాల్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి సీఐటీయూ అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏ రాములు మాట్లాడుతూ ఈ పట్టణంలో పేదలందరికీ ఇండ్ల స్థలాల కోసం సుదీర్ఘ పోరాటం చేసి 2004 ఏడాదిలో సర్వేనెంబర్ 523 లో 1800 మందికి పట్టాలు సాధించామన్నారు.అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు చేసిన విషయం ఆయన గుర్తు చేశారు.ఆ తర్వాత వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం శ్రీనివాస్ గౌడ్ లబ్దిదారులందరికీ అన్యాయం చేసి పట్టాలు వాపాసు తీసుకున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. కొంతమంది కోర్టుకు వెళ్లితే కేవలం ఆరుగురికి మాత్రమే అక్కడ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించారని, మిగతా వారికి తీవ్ర స్థాయిలో అన్యాయం జరిగిందని వారన్నారు.అనంతరం సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ మహబూబ్ నగర్ పట్టణంలోని సీడబ్ల్యూసీ గోదాములు పనిచేస్తున్న హమలీలకు ఉపాధి కోల్పోయారని, ప్రైవేటు గోదాములకు దాన్యం తరలిస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు. లోడింగ్ అన్ లోడింగ్, కూరగాయల మార్కెట్లో లోడింగ్ అన్లోడింగ్ చేసే కార్మికులకు కనీసం సేద తీర్చుకోవడానికి అర్డాలు లేవని గుర్తు చేశారు. మీ పాలన ఆయాంలో కార్మికులందరికీ న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలగకుండా, ప్రజాస్వామ్య వ్యవస్థ ను కాపాడుకుందామన్నారు.అలాగే ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యల్ని పరిష్కరించడానికి నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. రూల్ ఆఫ్ లా ను గౌరవించాలని, చట్టాన్ని గౌరవించి, ప్రజలకు వారి సమస్యలను పరిష్కారించి, అభివృద్ధి లో ముందుకు పోదాం అని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై రాజకీయాలు వాడుకోరాదన్నారు.రాజకీయాలు కేవలం ఎన్నికల వరకే ఉండాలన్నారు.అనంతరం అభివృద్ధి కోసం పనిచేయాలని ఆయన సూచించారు. సమస్యలు వినడమే కాదు వాటి పరిష్కారానికి నేను కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీ కోసం ఎప్పుడూ అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో టి. రాజేందర్ రెడ్డి , చంద్రకాంత్, రాజ్ కుమార్, సీనియర్ నాయకులు రామిరెడ్డి గారు, మహిళ జిల్లా కార్యదర్శి వి.పద్మ, కుర్మయ్య, ప్రశాంత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి హన్మంతు, మానిక్య రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డికి సీపీఐ(ఎం),సీఐటీయూ నేతల స్వాగతం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

స్థానిక ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డి సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయాన్ని ఆదివారం సందర్శించారు. ఆయనకు సీపీఐ(ఎం),సీఐటీయూ ,ప్రజా సంఘాల నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు ,పార్టీ సీనియర్ నాయకులు కిల్లె గోపాల్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ప్రధానంగా మహ బూబ్ నగర్ పట్టణంలోని సర్వేనెంబర్ 523లో గల ఇళ్లస్థలాల్లో జరుగుతున్న అక్రమ కబ్జాలను అరికట్టాలని నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని, సర్వే నెంబరు 227 బోయపల్లి గుట్టలో అక్రమంగా ప్రభుత్వ భూమిని ప్లాట్లుగా మార్చి లక్ష నుంచి రెండు లక్షల వరకు అమ్ముకుంటున్న నేతలపై చర్యలు తీసుకోవాలని .ప్రభుత్వ భూములు కాపాడి అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాల కోసం పంపిణీ చేయాలన్నారు. అలాగే డబల్ బెడ్ రూమ్ లలో జరిగిన అవకతవకలను అరికట్టి రోనాల్డ్ రోజ్ కలెక్టర్ ప్రకటించిన లిస్ట్ ప్రకారం అర్హులైన నిరుపేదలందరికీ డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలని. డివిటీపల్లిలో మిగిలిన డబల్ బెడ్ రూమ్లను నిజమైన లబ్ధిదారులకు పంపిణీ చేయాలన్నారు. మౌలాలిగుట్ట, పాలకొండ గుట్ట, బండమీదిపల్లి గుట్ట, పాత పాలమూరు దగ్గరలోని గుట్టలు, చిన్నదర్‌పల్లి గుట్టలు తదితర విలువైన ప్రభుత్వ భూములను కాపాడి భవిష్యత్తు ప్రజాఅవసరాలకు, పేదలకు ఇళ్ల స్థలాలకు ఇవ్వాలన్నారు.జగ్జీవన్ నగర్ కాలనీలోని రోడ్లు, డ్రైనేజీ ,కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పరచాలన్నారు. జగ్జీవన్ నగర్ రోడ్డు ట్యాంక్ బండ రోడ్డు అనుసంధానం చేయాలన్నారు.కమ్యూనిటీ హాల్లో కంప్యూటర్ శిక్షణ, కుట్టు మిషన్ శిక్షణ యువతీ యువకులకు ఉపాధి అవకాశాల కోసం శిక్షణ ఇప్పించాలన్నారు. పట్టణంలో పలు ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.సీఐటీయూ జిల్లా కమిటీ నుంచి సీడబ్ల్యూసీ గోదాంను వృధాగా ఉంచి ప్రవేట్ గోదాముల్లో నిల్వ ఉంచుతున్న దానిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ గోడౌన్ సి డబ్ల్యూ సి లోనే ధాన్యము ఎరువులు నిల్వ ఉంచి రైల్వే సి డబ్ల్యూసి హమాలీల కు పని కల్పించాలన్నారు. కూరగాయల హమాలీలకు విశ్రాంతి షెడ్డు నిర్మించాలన్నారు. ఏనుగొండ హమాలీలకు అడ్రస్ స్థలం కేటాయించాలన్నారు. ఆశ ,అంగన్వాడీ, మున్సిపల్, హమాలీలు ఇతర అన్నిరంగాల కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకి వేరువేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఇందులో సీఐటీయూ జిల్లా కోశాధికారి బి చంద్రకాంత్ సీపీఐ(ఎం) నాయకులు ఆర్ రామ్ రెడ్డి ,రాజ్ కుమార్, రామదాస్ ,మాణిక్యం రాజు ,గౌస్ బాయ్, ప్రశాంత్ ,భరత్ ,గోనెల రాములు, వరద గలెన్నలక్ష్మయ్య, హనుమంతు ,విష్ణు, పద్మ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ముఖ్యం

- జిల్లా సెషన్ జడ్జి బి పాపిరెడ్డి



నవతెలంగాణ-మహబూబ్ నగర్

నాలుగు గోడల మధ్య పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్య భాగమని జిల్లా సెషన్ జడ్జి బి పాపిరెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని క్రీడా మైదానంలో రెయిన్ బో ఉన్నత పాఠశాల యజమాన్యం స్పోర్ట్స్ డే సందర్భంగా క్రీడ సెలబ్రేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా జిల్లా సెషన్స్ జడ్జ్ బి పాపి రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు కూడా ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు. ఒకరోజు ప్రత్యేకంగా స్పోర్ట్స్ కు కేటాయిస్తూ పిల్లలను చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ప్రోత్సహిస్తున్న యాజమాన్యాన్ని అభినందించారు. విద్యార్థులు దృఢంగా ఉంటేనే చదువుల్లో కూడా ముందు ఉంటారని సూచించారు.ఆయనతో పాటు ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ సంధ్యారాణి , గెస్ట్ ఆఫ్ హానర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జిల్లా అండ్ సెషన్ కోర్టు మహబూబ్ నగర్ జనార్ధన్ మాట్లాడుతూ ప్రతి పాఠశాల యజమాన్యాలు విద్యార్థులను క్రీడల వైపు ప్రోత్సహిస్తూ క్రీడా పోటీలు తప్పక నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపల్ మమత, వైస్ ప్రిన్సిపల్ నరేష్‌కుమార్ , ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

నవతెలంగాణ - జడ్చర్ల

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఐద్వా రాష్ట్ర నాయకురాలు కందికొండ గీత అన్నారు. జడ్చర్ల మండల కేంద్రంలో గల వ్యాపార సంఘ భవనంలో ఏర్పాటు చేసిన ఐద్వా మండల స్థాయి సదస్సు నిర్వహించారు.(ఐద్వా) మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు కందికొండ గీత మాటాడారు. దేశవ్యాప్తంగా మహిళలు అన్ని రంగాల్లో విజయం సాధించినప్పుడే మహిళల అభివృద్ధి జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందన్నారు. ఆమె మాట్లాడారు అందులో భాగంగా ప్రతి మహిళ విద్య ఆర్థిక రంగాల్లో చురుకైన పాత్ర వహించి మహిళ సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించే విధంగా ప్రతి మహిళల్లో అటువంటి చైతన్యం కలిగి ఉండాలన్నారు. అనంతరం సంఘ నిర్మాణం ప్రజా సమస్యల పైన కార్యక్రమాలు నిరంతరం చేయగలిగినప్పుడే ప్రజలలో చైతన్య స్ఫూర్తి కలుగుతుందని అలాంటప్పుడే మహిళ హక్కులు సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. అనంతరం 25 మందితో ఐద్వా నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



కొనసాగుతున్న సంకల్పయాత్ర



ఆత్మకూరు : ఆత్మకూరు మండలంలోని మేడపల్లి , దేవరపల్లి గ్రామాల్లో ఆదివారం భారత్ వికాసిత్ సంకల్పయాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వివిధ పథకాలను, ప్రయోజనాలను ప్రజలకు వివరించడం జరిగింది. అటల్ పెన్షన్, ఆయుష్మాన్ భారత్ తదితర పథకాలపై ఎల్ఈడీ స్కిన్‌పై ప్రజలకు చూయించారు. అదేవిధంగా రైతులకు పంటలకు మందులను పిచికారి చేసే విధానాన్ని డ్రోన్ ద్వారా ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ కార్యక్ర మంలో మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు, వ్యవసాయ, ఆరోగ్యశాఖ సిబ్బంది, సర్పంచులు, కార్యదర్శులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఐదుమంది విద్యార్థుల.. గురుకుల ప్రవేశ పరీక్ష ఫీజు చెల్లింపు



పెబ్బేరు : పెబ్బేరు పట్టణం అంబేద్కర్ నగర్‌కి చెందిన ఆర్టీసీ డ్రైవర్ రాములు గురుకుల ప్రవేశ పరీక్షకు సన్నద్ధం అవుతున్న అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 15మందికి గురుకుల ప్రవేశం కోసం నిర్వహించే పరీక్ష ఫీజును చెల్లించారు. ఈ సందర్భంగా చిన్నారులు డ్రైవర్ రాములుకి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు చదువుకొని గురుకుల సీటు పొందాలని ఆకాంక్షించారు.

సెకండ్ ఏఎన్ఎంలకు.. ఉద్యోగ భద్రత కల్పించాలి : ఏఐటీయూసీ



నారాయణపేట టౌన్ : నారాయణపేట జిల్లా యూపీహెచ్ సీ హెల్త్ సెంటర్లలో దశాబ్ద కాలంగా విధులు నిర్వహిస్తున్న రెండవ ఏఎన్ఎం లకు ఉద్యోగభద్రత కల్పించాలని ఏఐటీయూసీ నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్న ఆధ్వర్యంలో ఆదివారం నారాయణపేట శాసన సభ్యులు డాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదకొండు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న రెండవ ఏఎన్ఎంలు కరోనా కాలంలో ప్రాణాలకు తెగించి పనిచేసిన టువంటి ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఏఎన్ఎంలకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కొంతమంది అధికారుల తప్పిదం వల్ల దశాబ్ద కాలంగా పనిచేస్తున్న ఏఎన్ఎంలు ఆందోళనలకు గురవుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. గత ప్రభుత్వ హయాంలో పనిచేసిన కొంతమంది అధికారులు తీసుకున్న తప్పిదమో, అనాలోచిత నిర్ణయంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, సమస్యను న్యాయబద్ధమైన పద్ధతుల్లో పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు పీ. వెంకటేష్, రెండవ ఏఎన్ఎం యూనియన్ సభ్యులు సరస్వతి, పుష్పలత, రామేశ్వరి, పుష్ప, వెంకటేష్, సాయప్ప, లక్ష్మణ్ తదితరాలు పాల్గొన్నారు. దశాబ్ద కాలంగా సేవలందిస్తున్న ఏఎన్ఎం లకు అన్యాయం జరనివ్వబోమని తప్పని సరిగా న్యాయం చేస్తానని ఎంఎల్ఏ పర్ణిక రెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు గురుకులం విద్యార్థి ఎంపిక

- అభినందించిన ప్రిన్సిపాల్ రాజారాం



ధన్వాడ : ఈ నెల 26 నుంచి 30 వరకు దేశ రాజధాని ఢిల్లీలో జరిగే 67వ జాతీయస్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య అండర్ -19 రెజ్లింగ్ (కుస్తీ) పోటీలకు స్థానిక కొండాపూర్ గిరిజన గురుకులంలో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతున్న సందీప్ ఎంపికయ్యాడు. ఇటీవల రంగారెడ్డి జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో బంగారు పతకం సాధించి జాతీయ స్థాయికి ఎంపికయ్యారని కొండాపూర్ గిరిజన గురుకులం ప్రిన్సిపాల్ రాజారాం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగబోయే జాతీయ స్థాయి పోటీలలో మంచి ప్రదర్శన కనబర్చాలని ఆకాంక్షించారు. విద్యార్థి ఎంపిక కావడం పట్ల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సురేష్ రావు, పీడీ డాక్టర్ రామ్మోహన్ గౌడ్ , పీఈటీ సుగుణాకర్, రెజ్లింగ్ కోచ్ శ్రీనివాస్,జిల్లా రెజ్లింగ్ సంఘం ప్రతినిధి రవికుమార్, హౌస్ మాస్టర్ రమేష్, ఆర్ట్ టీచర్ గోపీనాయక్, సోషల్ టీచర్ నర్సింహులు అభినందించారు.అధ్యాపకులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.


ఆర్ఐని నియమించండి..!



ఆత్మకూరు : ఆత్మకూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఇదివరకు ఇద్దరు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు ఉండగా కొన్ని నెలల క్రితం ఏసీబీ అధికారులు దాడులతో ఒకరిని తొలగించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఒక్కే రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా విధులను నిర్వహిస్తున్నారు. దీంతో వివిధ భూములు పంచానామాలకు వెళ్లి నివేదికలు తయారు చేయడం, కులం, ఆదాయం పత్రాలు త్వరితగతిన ఇచేందుకు ఇబ్బందిగా మారింది. మండలంలో దాదాపు 13 గ్రామాలు ఉన్నాయి, రోజు వివిధ గ్రామాల ప్రజలు వివిధ పనులు నిమిత్తం కార్యాలయంకు వస్తూపోతూ ఉంటారు. అయితే రెవెన్యూ ఇన్స్పెక్టర్ అందుబాటులో లేకపోవడంతో పలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఇటీవల ఎన్నికల కమిషన్ ఓటర్ల నమోదు ప్రక్రియను కొనసా గించడంతో వాటిని పరిశీలించి ఆమోదించడంలో దరఖాస్తుల పరిశీలన మందకొడిగా సాగుతు న్నదనే ఆరోపణలు లేకపోలేదు. మండలానికి దాదాపు 35 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ప్రతిరోజు వివిధ కేంద్రాల వారీగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదించాల్సి ఉంది. వాటి ప్రక్రియ కూడా మందకొడిగా సాగుతుందని కార్యాలయానికి వచ్చే వారు వాపోతున్నారు.కుల,ఆదాయ పత్రాలు సమయానికి అందడం లేదని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి కనీసం డిప్యూటేషన్ పై ఒక రెవెన్యూ ఇన్స్పెక్టర్‌ను నియమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు

పెద్దకొత్తపల్లి : మండలంలోని అదిరాల గ్రామానికి చెందిన ఆదేర్ల మాసిరెడ్డి ఆరోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు ఆదిరాల గ్రామానికి వెళ్లి భౌతికయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంబడి ఆదిరాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొల్కలపల్లి రామస్వామి ,పెద్దకొత్తపల్లి అశోక్ రెడ్డి, యాదగిరి రెడ్డి, ఆదిరాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



సింగోటం - గోపాల్‌దిన్నె కెనాల్ రైతులకు ..

నష్టపరిహారం చెల్లించాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్

వీపనగండ్ల : సింగోటం - గోపాల్‌దిన్నే లింకు కెనాల్‌లో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ కోరారు. మండల కేంద్రంలో సీపీఐ(ఎం) పార్టీ కార్యాల యంలో పార్టీ మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో సింగోటం - గోపాల్‌దిన్నే జిల్లా రిజర్వాయర్ కెనాల్ పనులు ప్రారంభమవుతున్న సందర్భంగా భూ ములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు రూ.40 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేయగా ప్రభుత్వం నేటికీ పరిహారం చెల్లించ లేదన్నారు. నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం సింగోటం - గోపాల్ దిన్నెలింకు కాలువలో భూములు కోల్పోతున్న రైతులకు తక్షణమే హరిహారం చెల్లించి పనులను వేగ వంతం చేయాలని పేర్కొన్నారు. ఉమ్మడి మండల రైతులు ప్రతి సంవత్సరం సాగు నీరందక పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోవడం జరుగుతుందన్నారు. ఈ లింకు కెనాల్ పనులు పూర్తయితే రైతులకు సాగునీరు పుష్కలంగా అందుతుందని పేర్కొన్నారు. 28 తేదీ నుంచి ప్రభుత్వ సంక్షేమాల కోసం అర్హులను ఎంపిక చేసేందుకు గ్రామ సభల ద్వారా నిర్వహించడం జరుగుతుందని ప్రభుత్వం ప్రకటించడం హర్షించదగ్గ విషయ మన్నారు. గ్రామసభలో అర్హులైన పేదల ందరికీ రేషన్ కార్డులు, ఇండ్లు సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. ఖరీఫ్ సీజన్లో సాగునీ రందక ఉమ్మడి రైతులు పంటలు ఎండిపోయి నష్టపోవడం జరిగిందని, రైతులకు నష్ట వరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రజా రవాణా బలోపేతం చేసేందుకు కొల్లాపూర్ వనపర్తి ఆర్టీసీ డిపో మేనేజర్లు ఉమ్మడి మండలంలోని ఆ గ్రామాలకు బస్సు సౌకర్యాలను మెరుగుపరిచి సమయానికి అనుకూలంగా బస్సులను నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాలరెడ్డి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు మహబూబ్ పాషా, ఎం కృష్ణయ్య ,శాంతమ్మ , మండల కమిటీ సభ్యులు సంగినేనిపల్లి సర్పంచ్ మౌలాలీ, రామచంద్రయ్య గౌడ్, సీ హెచ్ వెంకటయ్య, రవి ప్రసాద్, నిరంజన్, ఆశన్న, వి కృష్ణయ్య, ఈశ్వర్, నాగరాజు, వెంకటేశ్వర గౌడ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పలు వార్డులలో.. ఎమ్మెల్యే మార్నింగ్‌వాక్



నారాయణపేట టౌన్ : నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని 1, 3 వార్డులలో ఆదివారం నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఎమ్మెల్యేగా గెలిచిన కొన్ని రోజులకే వార్డులలో ఎమ్మెల్యే పర్యటించి వార్డు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన సందర్భంగా పార్టీలకు అతీతంగా సేవ చేయాలని దృక్పథంతో వార్డులలో ప్రకటించినట్లు తెలిపారు.నారాయణ పేటను అభివృద్ధి చేసుకుందామని అయా వార్డు ప్రజ లకు పిలుపునిచ్చారు. వార్డులలో నీటి కొరత, డ్రైనేజీ పరిశుభ్రత సక్రమంగా లేదని కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే ఉదయాన్నే వార్డులలో పర్యటించుట ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలు తమకు ఎలాంటి సమస్యలున్న నేరుగా తెలియపరచాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు, ఏ ఎం సీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , వివిధ వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

ఉప్పొంగిన అభిమానం..!



ఆత్మకూరు : నూతన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గెలుపొందిన తర్వాత మొదటిసారి ఆత్మకూరు పట్టణానికి శనివారం రావడం జరిగింది. దీంతో ఎమ్మెల్యేను సన్మానించడానికి పెద్దఎత్తున నాయకులు ,కార్యకర్తలు రావడంతో మండల పరిషత్ కార్యాలయం, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సందడి నెలకొంది. నాయకులు , కార్యకర్తలు సన్మానానికి తెచ్చిన శాలువాలు, పూలదండలతో సన్మానించడానికి పోటీపడ్డారు . పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధిక సంఖ్యలో అభిమానులు రావడంతో స్థల ప్రభావం కారణంగా చాలా మంది కార్యాలయం బయటనే నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ కార్యక్రమాన్ని పణాళిక ప్రకారం ఎంతమంది రావచ్చు, స్థల ఏర్పాటు, వారికి సీట్లు ఏర్పాట్లు, గ్రామాల వారీగా ఒక్కొక్కరూ కలిసే అవకాశం కల్పించడం, మైకు ఏర్పాటు, ఇలా ఒక క్రమ పద్ధతిలో లేకపోవడంతో కొంతమంది కార్యకర్తలు నిరాశకు లోనయ్యారు. ప్రత్యేకంగా విలేకరులకు ప్రత్యేక కేటాయింపు లేకపోవడంతో నిల్చుండే సమాచారం సేకరించే పరిస్థితి ఏర్పడింది. మునుముందు ఇలా జరగకుండా ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని పరువులు కోరుతున్నారు.

పుట్టగొడుగుల్లా ఫ్లెక్సీలు..

పట్టణంలో ఎమ్మెల్యే రాకతో ప్రధాన వీధుల గుండా రోడ్డు మధ్యలో , పక్కలో ఉన్నటువంటి విద్యుత్ స్తంభాలకు ఫ్లెక్సీలతో పట్టణం నిండిపోయింది. ఫ్లెక్సీలు వేసుకుంటేనే నాయకుడు అనే విధంగా కనిపించింది. మొత్తం మీద ఫ్లెక్సీలతో ప్రచారం కొనసాగించారు.

ఆర్థికసాయం అందజేసిన పూర్వ విద్యార్థులు



పెద్దకొత్తపల్లి: మండలంలోని పెద్దకారపాముల గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్‌లో 2003- 2004 సంవత్సరంలో పదో తరగతి బ్యాచ్ చెందిన తోటి విద్యార్థి యాపట్ల గ్రామానికి చెందిన శివశంకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు కొల్లే ఈశ్వర్, నీలం ఎల్ల స్వామి,వినోద్ రెడ్డి, సైదులు, జహంగీర్, వాజిద్, సతీష్, టీ. రాములు, శ్రీను, గోవింద్, యాదగిరి, నాగరాజు, టి రాములు, సంపంగి కృష్ణ, బి మల్లేష్, శ్రీనివాసులు, ఎం కృష్ణ, సతీష్, ప్రవీణ్, సికిందర్, రవి, తదితరులు ఆదివారం మృతుడు శివశంకర్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి మిత్రుని భార్యకు రూ. 60వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ స్నేహ బంధాన్ని చాటుకున్నారు. తన భర్తతోపాటు చదువుకొని జ్ఞాపకం ఉంచుకొని తమకు ఆర్థిక సహాయం చేసినందుకు బాధిత కుటుంబ సభ్యులు , భార్య వారికీ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రొఫెసర్ కోదండరాంకి వినతి..



ఉప్పునుంతల : ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు నాణ్యమైన విద్య బోధన అందించడానికి ప్రభుత్వం తేది 26/08/2023 రోజు జీఓ నెంబర్ 97 ద్వారా 1523 స్పెషల్ టీచర్ పోస్టులను ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నాణ్యమైన విద్యా బోధన అందించడానికి నియామక ప్రక్రియ చేస్తామని ప్రకటించింది కానీ నోటిఫికేషన్ ఇవ్వలేదు. ఈ నోటిఫికేషన్ కొరకు వేలాదిమంది నిరుద్యోగ స్పెషల్ టీచర్ అభ్యర్థులు వేచి చూస్తున్నారు. ఈ పోస్టులు గనుక భర్తీ చేసినట్లయితే ప్రత్యేక అవసరాలు గల పిల్లలందరికీ కూడా నాణ్యమైన విద్య అందుతుందని, ఈ విషయాన్ని తమ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి మెగా డీఎస్సీ లో భాగంగా వీలైనంత తొందరగా నోటిఫికేషన్ ఇప్పించాలని స్పెషల్ ఎడ్యుకేషన్ చేసిన నిరుద్యోగ అభ్యర్థులు ప్రొఫెసర్ కోదండరామ్ కి కలిసి వినతి పత్రం అందించి కోరడం జరిగింది. స్పెషల్ డీఎస్సీ అంశంపై స్పందించిన కోదండరాం తప్పకుండా ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి నోటిఫికేషన్ వచ్చేలా చూస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొలిపాక శివకుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ చలమల శ్రీనివాసులు గౌడ్, జనరల్ సెక్రెటరీ కట్టెకోల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపల్లి యాదగిరిరెడ్డి, పంజాల ప్రశాంత్ గౌడ్, మారగాని లక్ష్మీనారాయణ,పార్థివ్, రమేష్ ఇతర స్పెషల్ ఎడ్యుకేటర్ నిరుద్యోగ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకోవాలి

- తహసీల్దార్ అబ్రహాం లింకన్

మదనాపురం : తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద క్రైస్తవులు క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకు నేందుకు ప్రభుత్వం దుస్తుల పంపిణీని చేపట్టిందని తహసీల్దార్ అబ్రహాం లింకన్ అన్నారు. మదనాపురం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆదివారం ఆయా గ్రామాల క్రైస్తవులకు దుస్తులను పంపిణీ చేశారు.పేద ప్రజలు నిరాశ చెందకుండా సంతోషంగా ఉండాలని ప్రభుత్వం ఆకాంక్షిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జన్ను పద్మావతమ్మ, మార్కెట్ చైర్మన్ శ్రావణ్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గజ్జల నాగన్న, ప్రధాన కార్యదర్శి జగదీష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చెట్ల సాయిలు, యూత్ మండల అధ్యక్షులు చుక్క మహేష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ, ఆయా గ్రామాల నాయకులు, చర్చిల పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.



మైసమ్మ జాతరకు పోటెత్తిన భక్తులు



పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని నాయనోని పల్లి గ్రామ శివారులో శివారులో వెలసి భక్తులకు కొంగు బంగారంగా పేరుంది కోరిన భక్తులకు కోరికలు తీర్చే మైసమ్మ దేవత జాతరకు ఈ ఆదివారం భక్తులు పోటెత్తారు. ప్రతి ఆదివారం జరిగే మైసమ్మ జాతరకు నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల, మహబూబ్నగర్, హైదరాబాద్ అలాగే ఆంధ్రప్రదేశ్ లోని కర్నూల్, ఆత్మకూర్ తదితర నలుమూల గ్రామాల నుంచి భక్తులు దాదాపు 30 వేల మంది మైసమ్మ దేవతను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారని, అలాగే హుండీ ఆదాయం దాదాపు రెండు లక్షల 50 వేల రూపాయలు వచ్చిందని ఆలయ ఈవో రంగారావు తెలిపారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

ధరూర్ : గద్వాల మండలంలోని చెనుగోనిపల్లి గ్రామానికి చెందిన కుర్వ బీరప్ప మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరితమ్మ ఆదేశాల మేరకు..కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ బాబు.. రామలింగేశ్వర కాంళ్లే మృతదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధంజలి ఘటించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో రాఘురామి రెడ్డి, ధరూర్ రవి, ఈశ్వర్, వేణు, వెంకటన్న, ఆంజనేయులు, బుచ్చన్న, కురుమన్న తదితరులు పాల్గొన్నారు.



నిప్పంటించుకుని వ్యక్తి మృతి

ఉండవల్లి : మండలంలోని తక్కశిల గ్రామంలోని తెలుగు వెంకటరాముడు(60)పక్షవా తంతో బాధపడుతూ కాలు చేయి పనిచేయక పోవడంతో బాత్రూంకి వెళ్లి కాలుజారి కిందపడి గాయాలయ్యాయి. భార్య లక్ష్మీదేవి కూలి పనులు వెళ్లడంతో ఇంట్లో ఎవరి లేని సమయంలో ఆదివారం ఉదయం ఇంట్లో ఉన్న కిరోసిన్ పోసుకొని అంటించు కోవడంతో సమీపంలోని మద్దిలేటి పొగ చూసి గమనించి తెలపడంతో అప్పటికే మృతి చెందినట్లు ఎస్సై బాలరాజు తెలిపారు. ఆయనకి భార్యతో పాటు ముగ్గురు సంతానం. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
3
సోమవారం | డిసెంబర్ 25. 2023 | www.navatelangana.com

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు నందకిషోర్ ఎంపిక



నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

67వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి అండర్ 17వ బాలుర కబడ్డీ పోటీలు హనుమకొండలో జరిగిన టోర్నమెంట్లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జట్టు నల్గొండ జిల్లా జట్టుపై అత్యంత ప్రతిభను కనబరిచి ఫైనల్లో. హెూరా హెూరీగా సాగిన పోటీల్లో నాగర్ కర్నూల్ జిల్లా క్రీడాకారుడు నందకిషోర్ మంచి క్రీడ ప్రతిభ ప్రదర్శన ఇవ్వడం వల్ల రాష్ట్రస్థాయిలోనే మొదటి స్థానంలో నిలిచేందుకు కీలక పాత్ర పోషించాడు. నందకిషోర్ క్రీడాకారుడు కామారెడ్డి జిల్లాలో జనవరిలో జరిగే స్కూల్ గేమ్స్ జాతీయస్థాయి నేషనల్ స్థాయి కబడ్డీ టోర్నమెంట్ కు ఎంపిక కావడం జరిగిందని నాగర్ కర్నూల్ జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి పాండు తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లా క్రీడాకారుడు జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడంతో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం గోవిందరాజులు, జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ పాండు, జిల్లా %ట్రాజ% సెక్రెటరీ ప్రసాద్ గౌడ్ , జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి లు హర్షం వ్యక్తం చేస్తూ క్రీడాకారున్ని అభినందించారు . మంచి నైపుణ్యం గల క్రీడాకారులు తయారుచేసిన వ్యాయామ ఉపాధ్యాయులు ,కోచ్ మేనేజర్లందరి కూడా జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తరఫున ప్రత్యేకమైనటువంటి అభినందనలు అందించారు. లింగాల పాఠశాల 10వ తరగతి విద్యార్థి నందకిషోర్ జాతీయ స్థాయి క్రీడల్లో మంచి క్రీడ స్ఫూర్తిని చాటి రాణించాలని ఈ సందర్భంగా డీఈఓ గోవిందరాజులు కోరారు.

భక్తి శ్రద్ధలతో హనుమత్ వ్రతం



నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎర్రగడ్డ వినోభ నగర్ కాలనీలో గల శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం భక్తి శ్రద్ధలతో హనుమత్ వ్రతం నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు సర్వ వెంకటేశ్వర శర్మ తెలిపారు. నిన్న రాత్రి నుండి అఖండ భజనలు చేసి, ఆలయ అర్చకులు శివ వర ప్రసాద్ ఆధ్వర్యంలో వైభవంగా హనుమత్ వ్రతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త భూదాన సుబ్బారావు, కౌన్సిలర్స్ మలిశెట్టి పద్మమ్మ, బచ్చన్న యాదవ్, ఆలయ కమిటీ అధ్యక్షులు రామన్ గౌడ్, కార్యదర్శి లక్ష్మయ్య, సంజీవ గౌడ్, బ్రహ్మచారి, కృష్ణయ్య,గోవర్ధన్, దనుంజయ, రామారావు, రఘునందన్, నెహ్రూబాబు, భజన మండలి సభ్యులు,వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, మహిళలు ,అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న భక్తులకు సామూహిక భోజనాలు ఏర్పాటు చేశారు.

విద్యుత్ వైర్లను తొలగించాలి



నవతెలంగాణ- కోడేరు

మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన ఆది బంగారయ్య, బాలయ్య, బాలకృష్ణయ్య, రాములు అనే వారి ఇళ్లపై నుంచి విద్యుత్ లైన్ తీగలు వెళ్లడంతో వారు ప్రమాదకరంగా ఉన్న ఆ విద్యుత్ వైర్లను తొలగించి వేరే వైపు నుంచి లైన్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎప్పటినుండో విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు స్పందించడం లేదంటూ వారు తెలిపారు. విద్యుత్ వైర్లు ఇలాగే ఉంటే గాలి దుమారాలకు ఎప్పుడు తమ ఇళ్లపై తెగిపడతాయోనని వారు భయాందోళనలకు గురవుతున్నారు.కాబట్టి విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి కొత్త లైన్ ఏర్పాటు చేయాలని వారు కోరారు.

ఎమ్మెల్యే కసిరెడ్డికి ఘన సన్మానం

నవ తెలంగాణ వెల్దండ



వెల్దండ మండల పరిధిలోని దుబ్బ తండా వాసులు ఆదివారం కల్వకుర్తి నూతన ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణరెడ్డి నీ కలిసి ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తండాకు చెందిన వివిధ శాఖలలో ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేస్తున్న వారు , తండా యువకులు అందరూ కలిసి తండా అభివృద్ధికి మరిన్ని నిధులు విచించాలని ఎమ్మెల్యేని కోరారు. ఈ కార్యక్రమంలో తండావాసులు డాక్టర్ శివరాం, ఉమాపతి, శ్రీను నాయక్ , చందు, శంకర్, హనుమంతు, రెడ్యా , పవన్ , పకీర తదితరులు ఉన్నారు.

ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని వెన్న చర్ల గ్రామానికి చెందిన రజక వృత్తిదారుల సంఘం నాయకులు ఆదివారం పెద్దకొత్తపల్లి ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. తనకు ఇచ్చిన మాట ప్రకారం ఐక్యంగా ఉండి నన్ను నమ్మి ఎమ్మెల్యేగా జూపల్లి కృష్ణారావును గెలిపించినందుకు మీకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని, నాకు వెన్నంటుగా ఉండి కొండంత ధైర్యాన్ని ఇచ్చినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



మైసమ్మ దేవత జాతరకు పోటెత్తిన భక్తులు

నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని నాయనోని పల్లి గ్రామ శివారులో శివారులో వెలసి భక్తులకు కొంగు బంగారంగా పేరుంది కోరిన భక్తులకు కోరికలు తీర్చే మైసమ్మ దేవత జాతరకు ఈ ఆదివారం భక్తులు పోటెత్తారు. ప్రతి ఆదివారం జరిగే మైసమ్మ జాతరకు నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల, మహబూబ్నగర్, హైదరాబాద్ అలాగే ఆంధ్రప్రదేశ్ లోని కర్నూల్, ఆత్మకూర్ తదితర నలుమూల గ్రామాల నుంచి భక్తులు దాదాపు 30 వేల మంది మైసమ్మ దేవతను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారని, అలాగే హుండీ ఆదాయం



దాదాపు రెండు లక్షల 50 వేల రూపాయలు వచ్చిందని ఆలయ ఈవో రంగారావు తెలిపారు.

ముస్తాబైన ప్రార్థన మందిరాలు

- మానవాళి శాంతియుతే క్రిస్మస్
- క్రిస్మస్ పండుగకు ఏర్పాట్లు పూర్తి
- నేడే క్రిస్మస్ పండుగ

నవతెలంగాణ - తిమ్మాజిపేట

క్రైస్తవులలో రెండు తెగలు ఉన్నాయి రోమన్ క్యాథలిక్ లు మేరీమాతను బాల యేసును పూజిస్తారు ప్రొటెస్టెనులు ఏసుక్రీస్తు నా పూజించడం ఆనవాయితీ. యేసు అంటే రక్షకుడు ఏసు అనే పదానికి రక్షకుడు అనే అర్థం ఉంది. క్రీస్తు అంటే అభిశక్తుడు అని అర్థం. నశించిపోతున్న మనుషులను వెతికి రక్షించడానికి వచ్చాడు కాబట్టి ఆయనను రక్షకుడని వ్యవహరిస్తారు మానవాళి శాంతియుతంగా జీవించాలనేదే క్రిస్మస్ ముఖ్య సందేశం. ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఈ పండుగలో కులమతాలకు అతీతంగా అందరూ పాలుపంచుకొని క్రిస్మస్ సంబరాలు చేసుకోవడం ఆనవాయితీగా వస్తుంది. క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యమైన క్రిస్మస్ ట్రీ, స్టార్, దేవదూతలు, క్యాండిల్స్, బెల్స్, శాంటాక్లజ్.

క్రిస్మస్ విశిష్టత : ఏసుక్రీస్తు భూమిపై జన్మించిన సందర్భంలో సృష్టి ఏసుక్రీస్తును ఈ ప్రపంచానికి రారాజుగా భావించి మోకరిల్లుతుంది పకృతిలో ప్రతి వస్తువు చెట్లు సమస్త జీవరాసులు ఆరాధిస్తాయి ఈ సృష్టిలో అన్ని చెట్లకు పూసిన పూలతో ఆయనను ఆరాధిస్తారు. ఈ సమయంలోనే 'ఒక చెట్టు' తన ద్వారా దేవుడికి సమర్పించుకోవడానికి ఎలాంటి పూలు పళ్ళు లేక పూత పాక ఉండిపోవడంతో వేదనకు గురవుతుంది. ఈ సమయంలో దైవ సృష్టితో ఒక చెట్టుకు ఆకాశంలో నక్షత్రాలు పోస్తాయి. రకరకాల చెట్లు పళ్ళు, పూలు ఈ చెట్టుకు కాస్తాయి. దీంతో ఒక చెట్టు దేవుడిని ఆరాధించి తన కృతజ్ఞతలు తెలుపుకుంటుంది. అప్పట్నుంచి ఒక చెట్టుకు ప్రాధాన్యత లభిస్తుందని చెబుతారు. ఈ చెట్టునే ప్యారడైజ్ ట్రీగా కూడా వివరిస్తారు. క్రిస్మస్ వేడుకలు జరుపుకునే వారందరూ ఈ పండగ సందర్భంలో క్రిస్మస్ ట్రీని ప్రత్యేకంగా అలంకరించుకోవడం ఆనవాయితీ.

వేడుకలకు సిద్ధమైన చర్చీలు

మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న చర్చిలను అందంగా ముస్తాబు



చేశారు మండల కేంద్రంలో ఉన్న హెూలీ శాలెం చర్చి ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. సోమవారం క్రిస్మస్ పండుగను ఘనంగా చేసుకోవడానికి బన్నీ ఏర్పాట్లు చేశారు.

స్టార్ :దైవ సందేశాన్ని మానవాళికి అందించేందుకు దేవుడు సృష్టించిన జ్ఞానులను బెత్లహేము వరకు నడిపించడానికి 'నక్షత్రం' తోడ్పడిందని క్రైస్తవులు విశ్వసిస్తారు. జ్ఞానులతోపాటు గొల్లలకు దారి చూపించిన దివ్య నక్షత్రాన్ని క్రిస్మస్ సందర్భంగా ఇండ్లపై వ్యాపార సంస్థల్లో చర్చిల్లో అలంకరిస్తారు దేవదూతలు లోక రక్షకుడైన ఏసుక్రీస్తు భూమిపై అవతరిస్తున్నాడని ముందుగా ఈ లోకానికి చాటి చెప్పారని నమ్మకం.

క్యాండిల్స్ : చీకటిని పారద్రోలి పాప క్రియలు జరిగే స్థలంలో వెలుగునిచ్చి పాపాలను నివృతి చేసేవిగా కొవ్వొత్తులు వెలిగించడం క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యమైన ఘట్టం స్మరించుకునేందుకు ఈ కొవ్వొత్తులను వెలిగించడం క్రైస్తవుల సంస్కృతిలో భాగమైంది.

శాంటాక్లాజ్ : క్రిస్మస్ వేడుకల్లో ఆకర్షణీయంగా నిలిచే క్రిస్మస్ తాతగా పిలుచుకునే శాంటా క్రిస్మస్ తాత వస్తాడు రకరకాల బహుమతులను ఇచ్చి చిన్నారులనుఅలరిస్తారు.

మనిషి రూపంలో దేవుడు భూమిపై అనుసరించి రోజునే క్రిస్మస్ పండుగగా క్రైస్తవులు నిర్వహిస్తుంటారు. శాంతి ప్రేమ కరుణ దయ శ్యాము రక్షణ వంటి సుగుణ కలయికే స్ గా పేర్కొంటారు. రెండు వేల ఏళ్ల క్రితం ఏసుక్రీస్తు ఇశ్రాయేలు దేశంలో జెరూసలేం నగర బెత్తహేములోని ఒక పశువుల పాకలో మరియమ్మకు జన్మ జన్మించాడని క్రైస్తవులు చెప్పారు ఏసుక్రీస్తు ఈ భూమిలో అవతరించిన సమయంలో మనుషులు ఈర్ష ద్వేషాలు కుట్రలు, కుతంత్రాలతో కూడిన వాటితో జీవిస్తున్నారని ఈ జీవనం విధానాన్ని మార్చుకొని ఒకరికొకరు ప్రేమ దయ కరుణ ర్యాలీ గుణాలతో జీవించాలని బోధించాడు.



వరస సెలవులతో శ్రీశైలంకి పెరిగిన రద్దీ



నవతెలంగాణ- అచ్చంపేట

ప్రభుత్వ కార్యాలయాలకు పాఠశాలలకు క్రిస్టమస్ పండుగలు పురస్కరించుకొని వరుసగా ఆదివారం , సోమవారం, మంగళవారం మూడు రోజులు ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో పుణ్యక్షేత్రమైన శ్రీశైల క్షేత్రానికి భక్తుల రక్తి పెరిగింది. నల్లమల్ల అటవీ ప్రాంతంలోని ఘాట్ రోడ్డు వాహనాల రద్దీతో ఉంటుంది. అదేవిధంగా ఆర్టీసీ బస్టాండులలో శ్రీశైలం వెళ్లే బస్సు గోత్రం ప్రయాణికులు ఎదురుచూస్తున్నారు రద్దీ కూడా తీవ్రంగా ఉంది. ఆదివారం అచ్చంపేట బస్టాండ్ లో తాండూర్ డిపోకు చెందిన రెండు బస్సులు శ్రీశైల వెళ్లడానికి అచ్చంపేట బస్టాండ్ లో సిద్ధంగా ఉన్నాయి. రెండు బస్సులకు సరిపోను కంటే అధికంగా ప్రయాణికులు ఉన్నారు. దీంతో శ్రీశైలానికి అచ్చంపేట డిపో నుంచి బస్సు వేయాలని కొందరు ప్రయాణికులు రిసెప్షన్ కౌంటర్లో అడిగారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం కింద ఆర్టిసి బస్సులలో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించింది. దీన్ని మహిళలు పెద్ద మొత్తంలో చదివి చేసుకుంటున్నారని కొందరు ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లు చెప్తున్నారు. అయితే కొందరు మహిళలు ఎక్స్ప్రెస్ బస్సుల్లో ఎక్కి స్టేజీలు అనుమతులు లేని దగ్గర బస్సులను ఆపుతున్నారని ఆర్టీసీ మేనేజర్ తీసుకొచ్చిన సందర్భాలు ఉన్నాయి. ఈ విషయంపై ఆర్టీసీ ఎండి సజ్జనల్ కూడా స్పందించినట్లు. సోషల్ మీడియాలో పోస్టులు విడుదల చేశారు. దయచేసి గ్రామీణ ప్రాంత ప్రజలు ఎక్స్ ప్రెస్ బస్సులను వినియోగించకుండా , దూర ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, పల్లె వెలుగు బస్సులను వినియోగించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

- ఆరోగ్యంపై శ్రద్ధ తప్పనిసరి
- మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి:ఎడ్మ శ్రీను యాదవ్



నవతెలంగాణ అచ్చంపేట

రంగం, వ్యాయామ విద్యకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా క్రీడల్లో పాల్గొనాలని నాగర్ కర్నూల్ జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎడ్మ శ్రీను యాదవ్ సూచించారు. ఆదివారం అచ్చంపేట పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియంలో మాస్టర్ అథ్లెటిక్స్ జిల్లా జట్టుకు ఎంపికలు నిర్వహించారు.ఈ ఎంపికలో జిల్లా నలుమూలల నుండి వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ వెటరన్ క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని క్రీడా పోటీలలో తమ ప్రతిభ కనబరిచారు.ఈ సందర్భంగా 35 సంవత్సరాల నుండి 90సంవత్సరాల పైబడిన క్రీడా కారులకు 100మీటర్లు, 200మీటర్లు, 400మీటర్లు, 800మీటర్లు, 1500మీటర్లు, 5,000మీటర్లు,10,000మీటర్ల పరుగు పందెం, వాకింగ్,లాంగ్ జంప్, హై జంప్,ట్రిపుల్ జంప్,షార్ట్ పుట్,హ్యామర్ త్రో,డిస్కస్ త్రో,జావెలిన్ త్రో తదితర అంశాలలో ఎంపికలు నిర్వహించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా కార్యదర్శి శ్రీను యాదవ్ మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఒత్తిడిని జయించవచ్చని, ప్రతీ ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. ఆరోగ్యంగా ఉంటే జీవితంలో ఏదైనా సాధించగలమని తెలిపారు. ప్రస్తుత జీవనం పై ఆధునిక పోకడల ప్రభావం,మానసిక ఆరోగ్యం,శారీరక దారుఢ్యం, క్రీడల ప్రాధాన్యత,క్రీడల్లో వస్తున్న మార్పులు తదితర అంశాలపై ఆయన మాట్లాడారు.అనంతరం జిల్లా స్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను గుర్తించి రాష్ట్రస్థాయికి పంపిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వడ్ల కమలాకర్,సంయుక్త కార్యదర్శులు సుభాషిణి,రాజన్ గౌడ్ ,లీగల్ అడ్వైసర్ కర్నాటి శ్రీనివాసులు,అసోసియేషన్ సభ్యులు లక్ష్మీ,వ్యాయామ ఉపాధ్యాయులు ప్రకాష్, నరేందర్,బాల సుబ్రహ్మణ్యం,వెటరన్ క్రీడాకారులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభాస్ సలార్ మూవీలో ఉప్పునుంతలకు చెందిన ట్రైలర్ ట్రక్కులు

- తాడూరు,రాయిచెడు, దోమల పెంట గ్రామానికి చెందిన మూడు భారీ వాహనాలు వినియోగం
- రామోజీ ఫిలింసిటీ షూటింగ్ చిత్రీకరణ సమయంలో నెల రోజులుగా మంచి ఉపాధి
- సాహెూ,, గణేష్ గ్యాంగ్, సలార్ సినిమాలలో నా వెహికల్ వినియోగించినందుకు సంతోషంగా ఉంది.
- హీరోగా ప్రభాస్ నావాహనాన్ని బ్లాస్ట్ చేయడం సీన్ బాగుంది
- ట్రక్కు ఓనర్ గుండమోని బాలకృష్ణ యాదవ్, రాయిచెడు గ్రామస్తుడు

నవతెలంగాణ - ఉప్పునుంతల

ప్రపంచవ్యాప్తంగా ఈనెల డిసెంబర్ 22న సినిమా థియేటర్లలో రిలీజ్ అయిన సలార్



మూవీలో నటించిన అగ్ర నటుడుగా హీరోగా ప్రభాస్,హీరోయిన్ గా శృతిహాసన్, డైరెక్టర్ ప్రశాంత్ నిల్, తెరకెక్కించిన భారీ మూవీలో ఉప్పునుంతల మండలం పరిధిలో తాడూరు గ్రామానికి చెందిన ట్రైలర్ ట్రక్కు బండి యజమాని గుండమోని రమేష్ యొక్క వాహనం మూవీలో వాడినట్లు తెలిపారు. మరొక్క వాహనం ఉప్పునుంతల పరిధిలో రాయిచెడ్ గ్రామానికి చెందిన గుండమోని బాలకృష్ణ ట్రైలర్ ట్రక్కు ను ప్రధాన సన్నివేశంగా చిత్రీకరించారు. ఈ మూవీలో 30 నిమిషాల పాటు విలన్ పాత్రలో ఉన్న విలన్లు"కన్నేర డ్రగ్స్" తరలిస్తూ సినిమా లో ముఖ్యంగా రవాణా సరఫరా చేస్తూ చిత్రీకరించారు. మూడు వెహికల్ వరుసలో ఉన్న ముందు వాహన ట్రక్కు తనదేనని రియల్ సీన్లలో రియల్ గా బ్లాస్ట్ చేశారని నెలరోజులుగా మంచి ఉపాధి అవకాశం కల్పించిన సినిమా ఇండస్ట్రీ నిర్మాత డైరెక్టర్లకు అభినందనలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడైనా ఎక్కడైనా సినిమా రంగాలలో అవకాశాలు వస్తే వినికియో గించు కుంటామని లారీ ట్రైలర్ ట్రక్కు యజ మాను లు తెలిపారు. ప్రభాస్ అభిమానులు వాట్సాప్ సోషల్ మీడియాలలో మన ప్రాంతమైన వాహనాలు వినియోగించడం పై స్టేటస్ పోస్టులు పెట్టి వైరల్ చేస్తూ చక్కర్లు కొడుతూ యువత ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.



మున్నూరు కాపు తాలూక సంఘం కమిటీ ఎన్నిక



నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్ లో నాగర్ కర్నూల్ తాలూక సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తీగల సుభాష్, ప్రధాన కార్యదర్శిగా పాలమూరు సతీష్, కోశాధికారిగా తీగల జగదీష్ ను ఎన్నుకున్నారు. అలాగే యూత్ కమిటీ అధ్యక్షుడిగా కందురి కృష్ణ కుమార్, వైస్ ప్రెసిడెంట్ గా తీగల దినేష్, కోశాధి కారిగా జంగిటి రామ్ ప్రకాష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. ఈ సందర్భంగా నుతంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ సంఘం బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు.ఈ ఎన్నికలో కుల సంఘం పెద్దలు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

పురాతన ఆలయాలు, శిల్పాలను కాపాడుకుందాం..

- పురావస్తు పరిశోధకుడు డా. ఈమని శివనాగిరెడ్డీ..

నవ తెలంగాణ- వెల్దండ

పురాతన ఆలయాలు, శిల్పాలను కాపాడుకుందామని పురావస్తు పరిశోధకుడు డా. ఈమని శివనాగిరెడ్డీ అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండలం రాచూరులోని వెయ్యేళ్లనాటి ఆలయాలు, శిల్పాలు, శాసనాలను పురావస్తు పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్, సీఈవో డా. ఈమని శివనాగిరెడ్డి ఆదివారం పరిశీలించారు. రాచూరు గ్రామానికి చెందిన కోవూరి వెంకటరావు, బెక్కిరి సురేష్ రెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు రాచూరులోని హనుమాన్, శివ, భైరవ, కేశవ, పోచమ్మ ఆలయాలను, శిల్పాలను, శాసనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. హనుమాన్ ఆలయం ముందున్న రాతి కలశం, ఆలయంలో పూడుకుపోయిన శాసనం, రంగులతో కళతప్పిన సప్తమాతల శిల్పం, శిథిల శివాలయంలో భిన్నమైన భైరవ విగ్రహం, పోచమ్మ గుడి దగ్గర అమ్మవారు, భూమిలో కూరుకుపోయిన త్రికూటాలయం, కప్పురాళ్లు జారిపడిపోయిన శివాలయాలను పదిలపరచాలని రాచూరు గ్రామ ప్రజలకు శివనాగిరెడ్డి విజ్ఞప్తి చేశారు. శాసనాలను పరిశీలించిన ఆయన రాచూరుకు వెయ్యేళ్ల చరిత్ర ఉందని, శాసనాల్లో ఈ ఊరి పేరు రావితొర్రు, రావితొరుతి అని ఉందని, ఇక్కడ క్రీ.శ. 1137, ఫిబ్రవరి 21 నాటి కళ్యాణి చాళుక్య మూడో తైలపుని శాసనం, క్రీ.శ. 1157 డిసెంబర్ 27 నాటి కందూరు చోళ రాజు రెండో ఉదయాదిత్యుని శాసనం, క్రీ.శ. 1159 అక్టోబర్ 24 , క్రీ.శ. 1160వ సంవత్సరం శాసనాలు



ఉన్నాయని ఆయన వివరించారు. స్థానిక కేశవ దేవరకు, పానగల్లులోని సోమనాథ దేవాలయంలోని కేశవ దేవర దీపాలకు స్థానిక మల్లిశెట్టి, భూమి, మేకలు దానం చేసిన వివరాలున్నాయన్నారు. చారిత్రక ప్రాధాన్యత గల శిల్పాలు, శాసనాలపై వేసిన రంగులు తొలగించి, శిథిలమైన ఆలయాలను పదిలపరిచి, భావితరాలకు అందించాలని శివనాగిరెడ్డి కోరారు.

ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నేతలు..

నవతెలంగాణ - ఊరుకొండ

జడ్చర్ల శాసన సభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండీ ఘన విజయం సాధించి ఎమ్మెల్యే అయిన తర్వాత జడ్చర్ల నియోజకవర్గానికి విచ్చేస్తున్న సందర్భంగా ఆదివారం ఊరుకొండ మండల కాంగ్రెస్ నేతలుబాలనగర్ టోల్గేట్ దగ్గర స్వాగతం పలికి పూలమాలలు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సమ్మీ, కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గోపీనాయక్, సీఐ లక్ష్మణ్ నాయక్, జె.వినోద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే



వనపర్తి : రోడ్డు ప్రమాదంలో చేయి విరిగిపోయిన నాగవరం గ్రామానికి చెందిన మంగలి సత్యమును ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి నాగవరంలోని తన నివాసంలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రమాదానికి జరిగిన కారణాలను అడిగి తెలుసుకున్నారు. తనకు ఎలాంటి ఇబ్బంది లేదని మేలైన చికిత్స చేసుకోవాల్సిందిగా సూచించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు పార్టీ పెద్దలు తదితరులు ఉన్నారు.

సీఎం సమావేశానికి హాజరైన కలెక్టర్, ఎస్పీలు



వనపర్తి : హైదరాబాద్ కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి అధర్ ఇల్లు ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి హాజర య్యారు. ఈ సమావేశానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, సిపిలు ,జిల్లా ఎస్పీలతో నిర్వహి ంచిన సమావేశానికి వారు హాజరయ్యారు.

క్రీడలతో అంతర్జాతీయ గుర్తింపు
- ఎమ్మెల్యే మేఘారెడ్డి



వనపర్తి : ప్రతి విద్యార్థి ఉన్నత చదువులతోపాటు క్రీడల్లోనూ రాణిస్తే ప్రపంచ వ్యాప్త గుర్తింపు పొందవచ్చునని విద్యార్థులు చదువుతూపాటు క్రీడలపై దృష్టి సారించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి పట్టణంలోని దాచే లక్ష్మయ్య ఫంక్షన్ నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్ 17 కరాటే పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పలు జిల్లాల నుంచి హైదరాబాద్ షాద్నగర్ జడ్చర్ల ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా రంగారెడ్డి వరంగల్ నిజామాబాద్ నాగర్ కర్నూల్ గద్వాల నిర్మల్ మెదక్ ఆసిఫాబాద్ ఖమ్మం జిల్లాల నుంచి 1800 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నట్లు జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటములు సర్వసాధారణమని, గెలిచినా, ఓడిపోయినా విజేతలకే ఎక్కువ పట్టుదల ఉంటుందని ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములపై దృష్టి సారించకుండా క్రీడపై శ్రద్ధ వహించి విజయం సాధించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు విజయ్ కుమార్, రెహమతుల్లా, శేఖర్, రాము, సురేందర్, రాఘవేంద్ర, నరేందర్ జంపన్నలతోపాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నేతలు



ఊరుకొండ : జడ్చర్ల శాసన సభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండీ ఘన విజయం సాధించి ఎమ్మెల్యే అయిన తర్వాత జడ్చర్ల నియోజకవర్గానికి విచ్చేస్తున్న సందర్భంగా ఆదివారం ఊరుకొండ మండల కాంగ్రెస్ నేతలు బాలనగర్ టోల్గేట్ దగ్గర స్వాగతం పలికి పూలమాలలు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సమ్మీ, కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గోపీనాయక్, సీఐ లక్ష్మణ్ నాయక్, జె.వినోద్, తదితరులు పాల్గొన్నారు.

నాసిరకంగా కాల్వ నిర్మాణం..
- కట్టిన మూడు నెలలకే కూలిన కాల్వ గోడ



మరికల్ : మరికల్ మండలంలోని పల్లెగడ్డ నుంచి పూసల్ పహాడ్ గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గంలో కోయిల్ సాగర్ కాల్వ వెళుతున్నది. జూరాల నుంచి కోయిల్ సాగర్ కు పంపిణీ అవుతున్న వరద జలాలు తీలేరు దగ్గర ఎత్తిపోతల ద్వారా కాల్వ గుండా కోయిల్ సాగర్‌కు వెళుతున్నది. కాల్వ లీకేజీ కారణంగా నీళ్లు పోయేందుకు చిన్న పాటి కాల్వలాగ నిర్మాణం చేపట్టారు. గుత్తేదారు నాసిరకం పనులు చేపట్టడంతో కాల్వ గోడ నిర్మాణం చేపట్టిన కొన్ని నెలలకే కూలిపోయింది. గుత్తేదారుడు అరాకొర పనులు చేసి బిల్లులు తీసుకోవడం జరిగిందని, నాసిరకంగా పనులు చేయడం వల్లనే కాల్వ గోడ కూలిపోయిందని సమీప గ్రామ ప్రజలు తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి కూలిపోయిన పాటు కాలువ నిర్మాణం మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

27న మండల సర్వసభ్య సమావేశం

ఊట్కూర్ : ఈ నెల 27న మండల సర్వసభ్య సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం 2గంటలకు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో రమేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు హాజరుకావాలని కోరారు.

ఆర్థిక సహాయం

వనపర్తి : జిల్లా కేంద్రంలో 31 వ వార్డుకు చెందిన అమీనాభి అనారోగ్యంతో ఆదివారం మరణించింది. వార్డు కౌన్సిలర్ రాధాకృష్ణ, వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డికి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే మెగా రెడ్డి బాధిత కుటుంబానికి రూ.5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, కౌన్సిలర్ రాధాకృష్ణ, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, మహమ్మద్ సాజిల్, మనీర్ రియాజ్ జాంగిర్ అందరూ కలిసి మృతిచెందిన అమీనాభి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



స్థానిక సంస్థల ఎన్నికల్లో ముందంజలో ఉండాలి

• వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



నవతెలంగాణ - వనపర్తి

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు అన్ని విధాల సిద్ధంగా ఉండాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ కృతజ్ఞత సభ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పెద్ద మందిరం మండలం ముందరి తండాలో ఏర్పాటుచేసిన సమావేశంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి పాల్గొని మాట్లాడారు. మొదటినుంచి తనకు అండగా నిలిచి తన విజయానికి అహర్నిశలు కష్టపడిన ముందరి తండా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కార్యకర్తలకు ముఖ్య నాయకులకు అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామం నుంచి తన గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శ్రమించారని అలాంటి వారినందర్నీ గుండెల్లో పెట్టి చూసుకుంటానని ఆయన పేర్కొన్నారు. నవంబర్ 30వ తేదీ నాటికి తన వెంట ఉన్న ప్రతి ఒక్కరిని మర్చి పోలేనని స్థానిక సంస్థల్లోనూ వారికే మొదటి ప్రాధాన్యత ఉంటుందని గ్రామాల్లోని నాయకుల సమాలోచనల మేరకే ముందుకు వెళ్లాల్సి ఉంటుందని ఆయన సూచించారు. అనంతరం గ్రామ సర్పంచ్ జయంతి శంకర్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన పలువురు బి ఆర్ ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో చీకరు చెట్టు తండా సర్పంచ్ రాధాకృష్ణ వెల్టూర్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఘణపురం సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సోలిపురం రవీందర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నాయక్ గ్రామ వార్డు సభ్యులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి : సీఐటీయూ





నవతెలంగాణ - వనపర్తి

గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మండ్ల రాజు, పుట్ట ఆంజనే యులు డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా సీఐటీయూ కార్యాలయంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం, జిల్లా అధ్యక్షులు హను మంతు నాయక్ అధ్యక్షతన ఆదివారం నిర్వహి ంచారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మండ్ల రాజు, పుట్ట ఆంజనేయులు హాజరై ప్రసంగించారు. తెలంగాణ ఉద్యోగులు, కార్మికుల, ప్రజల ఆకాంక్షల మేరకు నూతన ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ, కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తాడని గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆశిస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నదన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు తమ సేవలు అందించిన గ్రామ పంచాయతీ సిబ్బందికి తమరి ఎన్నికల్లో మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా పెర్మనెంట్ చేయాలన్నారు. కనీస వేతనాలు అమలు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లు, గుమస్తాలను సహాయ కార్యదర్శులుగా నియమి స్తామనే హామీల అమ్ములకు సత్వరమే చర్యలు తీసుకోవాలన్నారు. ఆలోపు ఇతర శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ సిబ్బందికి జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచినట్లుగానే.. గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు పెంచాలని మల్టీపర్పస్ వర్కర్స్ విధానం రద్దుచేయాలన్నారు. పాత కేటగిరీను పునరుద్ధిం చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూలై, ఆగస్టు నెలలో 34 రోజులు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్న సందర్భలలో సమ్మెలకు మద్దతు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తప్పకుండా సమస్యను పరి ష్కారం చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామి ఇచ్చిందని గుర్తు చేశారు. నూతనంగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినందున ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము, తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్. జిల్లా కార్యదర్శి రాములు, కోశాధికారి పుష్పలత, జిల్లా నాయకులు దాసు చంద్రశేఖర్ యాదగిరి, అనిప్ ,బాలకృష్ణచారి, సుగ్రీ వుడు, ఎల్లయ్య శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, నా గన్న, భాగ్యమ్మ దేవమ్మ, వివిధ గ్రామ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

వణికిస్తున్న చలి...

- పెరిగిన పొగ మంచు • ఆందోళనలో హృద్రోగులు
- కరోనా ప్రభలనుందా? • జాగ్రత్తలు పాటించాలి



'చలికాలం కొత్తేమీ కాదు.. ప్రతి ఏడాది వచ్చేదే..! ప్రస్తుత శీతాకాలం చలి తీవ్రతే కొత్త అనపిస్తుంది.. మండలంలో 16 డిగ్రీల సెల్సియస్ గా ఉష్ణోగ్రత నమోదవుతోంది. పగలంతా మేఘాలు కమ్ముకుని చూద్దామన్న ఎండ కాంతులు కనిపించడం లేదు. గత 15 రోజులుగా ఇదే తంతు. ఈసారి చలి ఎక్కువది.. వర్షాలు తక్కువ ఉంటే గొడ్డు చలి ఎక్కువవుతుంది.. చెరువులు కుంటల్లో నిండా నీళ్లు ఉంటే చలి తక్కువ ఉంటది.. పులిని చూసి భయంతో వణుకుతామో లేదో కానీ చలికి మాత్రం గజగజ వనికి పోతున్నాం.. అడవి ప్రాంత గిరిజన గ్రామాల్లో చలి తీవ్రత ఇంకా ఎక్కువగానే ఉంటుందని.. మైదాన ప్రాంత ఊర్లలోనే ఇంత ఎక్కువగా ఉందని.. చలి తీవ్రత కారణంగా ఇంటి ముందు మంటలు వేసుకొని గుంపులుగా చలి కాచుకోవాల్సిందే..! అంటూ ఆయా గ్రామాలలో రకరకాలుగా చలి తీవ్రత పట్ల చర్చించుకుంటున్న ప్రజల మనోభావాలు నవతెలంగాణలో..

నవతెలంగాణ -బల్మూరు

గత వారం రోజులుగా ఉదయం పూట సమయాలలో మంచు కురుసుడు ఎక్కువైందని, పొగ మంచు కు ముందర ఉన్న వారిని సైతం గుర్తించలేకుండా పోతున్నామని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పొద్దున్న లేచి వ్యవసాయ పొలాల పనులకు వెళ్లాలంటే పొగ మంచుతో వెళ్లలేక పోతున్నామని పనులు ఆగిపోతున్నాయని రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. చలికి కాళ్లు చేతులు పట్టుక పోతున్నాయని వివిధ పనులపై ద్విచక్ర వాహనాలపై ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే పొగ మంచు కారణంగా రహదారులు కనిపించడం లేదని, లైట్లు వేసుకున్న ఉపయోగం లేకుండా పోతుందని తద్వారా ప్రయాణాలు బందు చేసుకుంటున్నామని పలువురు వాహనదారులు వాపోతున్నారు. ఆటోలు జీపులు సైతం పొగ మంచు కారణంగా రోడ్లపై తిరగలేక పోతున్నామని మా బతుకు బండి ఆగి పోతుందని చలి తీవ్రత పట్ల వాహన డ్రైవర్లు విచారం వ్యక్తం చేస్తున్నారు. పొగ మంచు కారణంగా వాహనాలు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని తద్వారా వాహనదారులు ద్విచక్ర వాహన దారులు సూర్యకాంతి పూర్తిగా వచ్చాకనే బయటికి వెళ్లేందుకు ప్రయత్నించాలని హడావిడి ప్రయాణాలు చలికాలంలో పొగ మంచు ఉన్న సమయంలో చేయరాదని సూచిస్తున్నారు.

ప్రస్తుత చలికాలంలో తీవ్రస్థాయిలో చలి ఉన్నందున హృదయ సంబంధిత వ్యాధిగ్రస్తులు మరియు దీర్ఘకాలిక క్షయ టిబి వంటి రోగులు చలికాలంలో తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శ్వాస కోశ సంబంధిత వ్యాధిగ్రస్తులు బయటికి వెళ్లాలంటే భయంతో వణికి పోతున్నారు. దగ్గు జలుబు ఆస్తమా వంటి హృదయ సంబంధిత వ్యాధితో బాధపడేవారు చలిలో బయటికి వెళ్ళక పోవడమే మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఉదయం పూట మార్నింగ్ వాక్కు వెళ్లే వారు కూడా సరైన దుస్తులు ధరించి బయటికి వెళ్లాలని ప్రధాన రహదారులపై కాకుండా క్రీడా మైదాన ప్రాంతాలలో మార్నింగ్ వాక్ చేసుకుంటే మంచిదని సూచిస్తున్నారు.

ప్రస్తుత చలికాలం చలి తీవ్రత కారణంగా మళ్లీ కరోనా వ్యాప్తి చెందుతుందేమోనని ఆయా గ్రామాల లో పుకార్లు చక్కర్లు కొడుతున్నాయి. దీంతో గ్రామీణ ప్రజలు మళ్లీ కరోనా బారిన పడతామా?.. అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కరోనా మళ్లీ ప్రభలుతుందని జాగ్రత్తలు పాటించాలని హెచ్చరికలు వినిపిస్తుండడంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు చలి తీవ్రత ప్రభావం వల్ల కూడా కరోనా వ్యాప్తి చెందవచ్చు అని ఆందోళన చెందుతున్నారు. చలి ప్రభావం కారణంగా ఆందోళన చెందకుండా సరైన జాగ్రత్తలు పాటించి చలికాలంలో వ్యాప్తి చెందే అనారోగ్యాల పట్ల జాగ్రత్తలు పాటించాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.



స్వతంత్ర ఉద్యమంలో హిందూ, ముస్లింల పోరాటం నేటి తరాలకు స్ఫూర్తి

• ప్రజాసంఘాల నాయకులు



నవతెలంగాణ- మహబూబ్ నగర్

స్వతంత్ర ఉద్యమంలో హిందూ ముస్లింల పోరాటం నేటి తరాల వారికి ఎంతో స్ఫూర్తిగా నిలిచిందని పలు ప్రజాసంఘాల నాయకులు అన్నారు. ఆదివారం టీఎన్జీవో భవనంలో అష్ఫాఖ్ ఉల్లా ఖాన్ రాంప్రసాద్ బిస్మిల్లా స్మారక సభ నిర్వహించారు. ఈ సభకు టిఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ఖలీల్ అధ్యక్షత వహించారు. వివిధ ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ దేశ స్వతంత్ర ఉద్యమంలో హిందువులు ముస్లింలు ఐక్యంగా ఉద్యమించారని భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని వారు కొనియాడారు. దేశ స్వతంత్రోద్యమ అమరవీరులను స్మరించడం అంటే ప్రజాస్వామ్య విలువలను, మతసామరస్యాన్ని కాపాడడమే వారికి నిజమైన నివాళిలని తెలిపారు. ప్రజలు నియంతృత వైఖరిని ఎక్కువ కాలము సహించరని ఈమధ్యలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు వాటికి నిదర్శనమన్నారు. దేశంలోప్రమాదకరమైన విపత్తు ఒకటి పొంచి ఉందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంబేద్కర్ రాజ్యాంగానికి సంఘ్ పరివార్ వారి యొక్క మనుధర్మ శాస్త్రానికి మధ్య ప్రధాన వైరుధ్యం కొనసాగుతుందని తెలిపారు. భారతదేశ రాజకీయాలలో ఈ వైఖరి బలంగా కొనసాగుతున్నాయని వారు తెలిపారు. సంఘ పరివారశక్తులు హిందూ మతాన్ని ఓటు బ్యాంకుకు ఉపయోగించుకొని మల్టీనేషన్ కంపెనీలకు సేవకులుగా వ్యవహరిస్తున్నారని వారు విమర్శించారు. అందుకు దేశాన్ని ఫాసిజం వైపు నెట్టి వేస్తున్నారని వారు ఆవేదన వెలిబుచ్చారు. జాత్య అహంకారం అనేది అత్యంత ప్రమాదకరంగా జాతీ యంగా అంతర్జాతీయంగా ముందుకొస్తున్న తరుణంలో మనము నివసిస్తున్నామన్నారు. ఈ సందర్భంలో అమరులను స్మరిస్తున్నామన్నారు.జాతి అహంకారాన్ని ఫాసిజాన్ని మతోన్మాదాన్ని ఎదుర్కోవటం ప్రథమ కర్తవ్యంగా నేడు భారత ప్రజల ముందు ప్రధాన కర్తవ్యం ఉందని వారు గుర్తు చేశారు. వీరితోపాటు తెలంగాణ సాధన కొరకు అమరులైన వీరుల్ని భారత స్వతంత్ర ఉద్యమం అమరవీరులని వాళు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పాలమూరు అధ్యయన వేదిక కన్వీన రాఘవచారి కేసి వెంకటేష్,వెంకట్ రాములు, చైతన్య మహిళా సంఘం నాయకురాలు శ్రీదేవి, ఎమ్మార్పీసి నాయకుడు హనీఫ్ అహ్మద్, టిపీఎఫ్ నాయకులు బుచ్చారెడ్డి, మన్నెంకొండ, డిటీఎఫ్ నాయకులు శ్రీశైలం, రవీందర్ గౌడ్,వెంకటేష్, మైనార్టీ జేఏసీ నాయకులు షేక్ ఫారుక్ హుసేన్, సమద్ ఖాన్, మోసిన్ ఖాన్ , ఇమాన్ కమిటీ నాయకులు సలీం, సమధర్మ ప్రచార పరిషత్ అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, జిల్లా అధ్యక్షులు కార్యదర్శి పి విజయ్ కుమార్, పి యాదగిరి, తెలంగాణ విద్యార్థి వేదిక నాయకులు నరసింహులు, ప్రజా కళాకారులు జక్క గోపాలు, ఒన్నాడ అంజన్న, మీరు మహబూబ్ లి ఖాన్ ఫౌండేషన్ అధ్యక్షులు రహీం, సృజన, బాలకృష్ణ జైపాల్, ఫకీర్ సంఘం నాయకులు జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

గడ్డి వాము దగ్ధం



నవతెలంగాణ-కుల్కచర్ల

మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ గ్రామంలో కాకి బిచ్చయ్య అనే రైతు పొలం దగ్గర పశువుల కోసం అని పేర్చిన రెండు వరి గడ్డివాములు ఆదివారం దగ్ధమయ్యాయి. ఎంతో కష్టపడి పేర్చిన గడ్డివాము కాలి బూడిదయిందని బిచ్చయ్య, అయన కుటుంబ సభ్యులు కన్నీరు అయ్యారు. తన ఆర్థికపరిస్థితి బాగా లేదని కాబట్టి తనను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘువీరారెడ్డి



నవతెలంగాణ-ధారూర్

మండల పరిధిలోని క్రిస్టమస్ పండుగ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘువీరారెడ్డి ఆదివారం క్రైస్తవ సోదరులకు, పార్టీ కార్యకర్తలకు పార్టీ నాయకులకు క్రిస్టమస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆటల పోటీలు





నవతెలంగాణ-మర్పల్లి

మండల కేంద్రంలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని ఆదివారం చర్చి వద్ద వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మహిళలు, పిల్లలు, పెద్దలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశ నోటిఫికేషన్

- దరఖాస్తు చివరి తేది-06-01-2024
- అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా సమన్వయాధికారిణి పి.అపర్ణ



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి లో ప్రవేశానికి 2024-25 విద్యాసంవత్సరానికి గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన ఉత్తమ విద్యను అందించడానికి వారిలో నిఘూడీకృతమై ఉన్న ప్రతిభను గుర్తించి ఆయారంగాల్లో వారిని ప్రోత్సహించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో నిర్వహించబడుతున్న సాంఘిక సంక్షేమ సంస్థల ఆధ్వర్యంలో ఇంగ్లీష్ మీడియంలో విజయవంతంగా నడుస్తున్న వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశానికి ఎంపిక చేసిన కేంద్రాల్లో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామం. అప్లికేషన్ ప్రారంభ తేదీ :08-12-2023, అప్లికేషన్ చివరి తేదీ :06-01-2024, ప్రవేశ పరీక్ష తేదీ :11-02-2024, సమయం : ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు అప్లికేషన్ వెబ్సైట్, %www.tswreis.ac.in www.tgcet.cgg.gov.in www.tgtwgurukulam.telangana.govwww.mjpt-bcwreis.telangana.gov.in అప్లికేషన్ చేయుటకు కావలసినవి. విద్యార్థి పేరు, స్కూల్ బోనఫైడ్‌లో ఉన్న పుట్టిన తేది, మొబైల్ నెంబర్, విద్యార్థి ఆధార్ నెంబర్, కులం (వివరాలు), విద్యార్థి ఫోటో, విద్యార్థి సంతకం కావాలని తెలిపారు.

చర్చికి మైక్ సిస్టం అందజేత



- బీఆర్ఎస్ నాయకులు యాదగిరి

నవతెలంగాణ-ధారూర్

మండల పరిధిలోని అల్లపూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ కుమారుడు బీఆర్ఎస్ నాయకులు ఆర్ యాదగిరి గ్రామంలో చర్చికి తన సొంత ఖర్చులు రూ.24 వేలతో క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చిలో ప్రార్థన కోసమని మైక్ సిస్టంను గిఫ్ట్‌గా ఇచ్చి పాస్టర్‌కు అందజేశారు. కార్యక్రమంలో పాస్టర్ మోజెస్, సర్పంచ్ రుమ్మ జయమ్మ, బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, యాదగిరి పాల్గొన్నారు.

నేడు క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి హాజరు



నవతెలంగాణ-తాండూరురూరల్

నేడు క్రిస్మస్ వేడుకను పురస్కరించుకొని తాండూరు మండలం. అంతారం, చెంగోల్ గ్రామాలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ సిబ్బంది ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు పార్టీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన చర్చీలు





- రోమన్ క్యాథలిక్ చర్చీలో పశువుల పాక ఏర్పాటు
- విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబయిన చర్చీలు
- ఆకట్టుకుంటున్న క్రిస్మస్ ట్రీ
- రాత్రి 10 గంటల నుండే ప్రార్థనలు

నవతెలంగాణ-పరిగి

క్రిస్మస్ సందర్భంగా ఆదివారం పరిగి పట్టణ కేంద్రంలోని రోమన్ క్యాథలిక్ చర్చ్, మెథడిస్ట్ చర్చ్, స్మరణ ఫెత్ హెూం చర్చలను సుందరంగా ముస్తాబు చేశారు. రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. రోమన్ క్యాథలిక్ చర్చీలో పశువుల పాకను ఎంతో ఆకర్షణీయంగా ఏర్పాటు చేశారు.ఈ పశువుల పాకలో ఏసుప్రభు, మరియమ్మ ఇతర విగ్రహాలన్నీ ఏర్పాటు చేశారు. క్రిస్మస్ ట్రీని సుందరంగా అలంకరించారు. రోమన్ క్యాథలిక్ చర్చ్‌లో ఏర్పాటు చేసిన పశువుల పాకను పరిగి పట్టణవాసులు, క్రైస్తవ సోదరులు సందర్శించారు. క్రిస్మస్ సందర్భంగా రాత్రి 10 గంటల నుండి ప్రార్థనలు ప్రారంభమయ్యాయి. రోమన్ క్యాథలిక్ చర్చ్ విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ తంకప్పన్, సతేందర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పరిగి పట్టణవాసులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.



ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి శుభాకాంక్షల వెల్లువ



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీతో ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొంది హ్యాట్రిక్ విజయం సాధించిన శుభసందర్భంగా గౌరవ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ గారిని వివేకానంద నగర్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి హర్షం వ్యక్తం చేస్తూ, శాలవతో సత్కరిస్తూ అభినందనలు తెలియచేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు చాంద్ పాషా, సాయి బాబు చౌదరి, గంగాధర్, కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు, అభిమానులు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ.. 'నా మీద విశ్వాసం ఉంచి ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో నన్ను గెలిపించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు' అని తెలిపారు. శేరిలింగంపల్లి ప్రజానీకానికి ఎల్లవేళల ఋణపడి ఉంటనాని, 'నన్ను వెన్నంటి నడిపించిన కేసీఆర్, కేటీఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు, కార్పోరేటర్లకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు, ఉద్యమకారులకు, కార్యకర్తలకు అభిమానులకు, కాలనీ అసోసియేషన్ సభ్యులు అందరికీ నా పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను' అని గాంధీ తెలిపారు. మరింత బాధ్యతగా శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి బీఆర్ఎస్ పార్టీ నాయకులు చాంద్, పాషా, సాయి బాబు, చౌదరి గంగాధర్, కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, అభిమానులు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

విద్యుత్ సమస్యలపై స్పందించిన అధికారులు



- విద్యుత్ సమస్యలుంటే సేవా కేంద్రంలో ఫిర్యాదు చేయవచ్చు
- వికారాబాద్ ఏడీఈ సత్యనారాయణ



నవతెలంగాణ-ధారూర్

మండల పరిధిలోని అంతారం గ్రామంలో శుక్రవారం విద్యుత్‌శాఖ అధికారులు ఏడీఈ సత్య నారాయణ రెడ్డి, ఏఈ వేణుగోపాల్ రెడ్డి వారి సిబ్బందితో ప్రజలను కలిసి విద్యుత్తు సమస్యలు తెలుసుకొని పంట పొలాల్లో ఉన్న సమస్యలను, వేలాడుతున్న తీగలను గుర్తించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది ఉన్నతాధికారులు వెం టనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని ఆదేశాలు ఇవ్వడంతో ఇంటర్ పోల్స్ వేయించారు. అలాగే ఇకముందు ఎలాంటి సమస్యలు ఉన్న వికా రాబాద్ ఏడీఈ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విద్యుత్ వినియోగదారుల సేవా కేంద్రంలో ఫిర్యాదు చేయాలనీ వికారాబాద్ ఏడీఈ సత్యనా రాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలియచేశారు. త్వరితగతిన సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని విద్యుత్ వినియోగదారులు ఈ అవకా శాన్ని సద్వినియోగపరచుకోవాలని అలాగే విద్యుత్ బకాయిలను సకాలంలో చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

రాంపూర్ గ్రామంలో శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- బ్రహ్మోత్సవాలకు సర్వసిద్ధం
- ధ్వజా రోహణ మహెూత్సవం
- సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి





నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని రాంపూర్‌లో ఆదివారం శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ధ్వజరోహణ వైభవంగా ప్రారంభమైయ్యాయి. ఈనెల 23 నుండి 28 వరకు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నట్లు ఆలయకార్య ఈవో స్నేహలత తెలిపారు. స్థానికులతో పాటు ఆలయ నిర్వహికులు సర్పంచ్ శ్యామ్‌సుందర్ రెడ్డి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. 24న ధ్వజరోహణ, 25న తీర్థ కల్యాణోత్సవం, అన్నదానం, 26న రాత్రి ఆలయ ప్రాంగణంలో భజన పోటీలు రథోత్సవం, 27న దోత్సవం, బండ్ల తిరుగుట, 28న చక్రతీర్థం గరుడసేవ, నాగవల్లి కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగిస్తున్నట్లు ఆలయ నిర్వహణ అధికారి ఈవో స్నేహలత తెలిపారు. బ్రహ్మోత్సవాలకు మండల కేంద్రంతో పాటు హైదరాబాద్, శంషాబాద్, షాద్‌నగర్, ఆమనగల్, కల్వకుర్తి, జడ్చర్ల, నాగర్ కర్నూల్, అచ్చంపేట కేశంపేట్ మండలాల నుండి ఈ దేవాలయానికి భక్తులు తరలి వచ్చి వస్తున్నట్లు నిర్వాహకులు చెప్పున్నారు. సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి జోష్ణ వారి సతీమణితో కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక

- అందజేసిన సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని ఆదివారం రాంపూర్ గ్రామంలో జరుగుతున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఈనెల 23 నుండి ప్రారం భమై1/1/2034కు ఉంటుందని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయ ణరెడ్డి, నాగర్ కర్నూల్ మాజీ పార్లమెంట్ సభ్యులు మల్లురవి, నాగర్ కర్నూల్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్, ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, లఫ్లీ ఫర్ సిఓడబ్లు ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ బాయ్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ నయీమ్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక రాంపూర్ గ్రామ సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి అందజేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో నాయకులు కాకి కృష్ణ, రాజు, జంగిలి గ్రామ పెద్దలు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



బాగా చదువుకుని తల్లి తండ్రులకు పేరు, ప్రఖ్యాతులు తీసుకురావాలి



- సైబేజ్ సాఫ్ట్‌వేర్ కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌లు జై.కృష్ణన్, సురేష్ మామునురు, పుచ్చవెంకటేశ్వర్
- ఫీజులు చెల్లించలేని విద్యార్థులకు సైబేజ్ ఖుష్బు స్కాలర్ షిప్స్ అందజేత

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

కష్టపడి బాగా చదువుకొని తల్లి తండ్రులకు పేరు తీసుకురావాలని సైబేజ్ సాఫ్ట్‌వేర్ కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌లు జై.కృష్ణన్, సురేష్ మామునురు, పుచ్చవెంకటేశ్వరలు అన్నారు. గచ్చిబౌలి డీఎల్ఎఫ్ బిల్డింగ్‌లోని సైబేజ్ సాఫ్వేర్ కంపెనీ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ఆదివారం సైబేజ్ ఖుష్బు ప్రోగ్రాం నిర్వహించారు. కండ్లకోయ, మేడ్చల్ జిల్లాలో ఉన్న సీఎంఆర్ కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నుండి 14 స్టూడెంట్స్, దుండిగల్‌లో ఉన్న ఎమ్ఎల్ఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజీలో 14 మంది బీటెక్ మొదటి సంవత్సరం చదువుతూ ఫీజులు చెల్లించడానికి ఇబ్బంది పడుతున్న విద్యార్థిని విద్యార్థులకు రూ.17,87,000.00 సైబేజ్ ఖుష్బు స్కాలర్ షిప్‌ను వారి కాలేజీ ఫీజులు, హాస్టల్ ఫీజులు చెల్లించడానికి సైబేజ్ సాఫ్ట్‌వేర్ కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌లు జై.కృష్ణన్, సురేష్ మామునురు, పుచ్చవెంకటేశ్వరలు కలిసి అర్హులైన విద్యార్థులకు చెక్కులను అందచేశారు. సైబేజ్ కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సురేష్ మామునూరు మాట్లాడుతూ కష్టపడి బాగా చదువుకొని తల్లి తండ్రులకు పేరు తీసుకురావాలని బాగా చదివితే భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు వస్తాయని భవిష్యత్ బాగుంటుందన్నారు. వారికి బీటెక్ అయిపోయేంత వరకు 4 సంవత్సరాలు సైబేజ్ ఖుష్బు ప్రోగ్రాం ద్వారా ప్రతి సంవత్సరం స్కాలర్షిప్ ని అందిస్తామని తెలిపారు. సీఎంఆర్ కాలేజ్ ప్రిన్సిపల్ మేజర్ నారాయణ, ఎమ్ఎల్ఆర్ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావులు మాట్లాడుతూ సైబేజ్ ఖుష్బు స్కాలర్షిప్ కోసం సీఎంఆర్ కాలేజీని సెలెక్ట్ చేసుకోవడం పేద విద్యార్థులకు స్కాలర్షిప్ అందిస్తూ ఉన్నత చదువు కోసం చేయూత నివ్వడం చాలా సంతోషకరమని సైబేజ్ సీఎస్ఆర్ హెడ్ రీతూ నతనికు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు, వారి తల్లితండ్రులు సైబేజ్ ఖుష్బు స్కాలర్షిప్‌కు సెలెక్ట్ అయి స్కాలర్షిప్ అందుకున్నందుకు చాలా సంతోషించారు అలాగే పేద పిల్లల చదువు కలలని సాకారం చేస్తున్నందుకు సైబేజ్ కంపెనీకి సైబేజ్ సీఎస్ఆర్‌టీంకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మొదటి సంవత్సరం కోర్స్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, ప్లేస్మెంట్ హెడ్ రవిచంద్ర, ట్రైనింగ్ హెడ్ రాజశేఖర్ రెడ్డి, సైబేజ్ కంపెనీ నుండి సీనియర్ వైస్ ప్రెసిడెంట్స్ జై కృష్ణన్, సురేష్ మామునురు, సీనియర్ ఎక్జిక్యూటివ్ సీఎస్ఆర్ సురేష్ అనపురపు, హెచ్ఆర్ కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.